RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 35 గురువారం 11 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో సహాయక కేంద్రం

2 లో

తెలంగాణ భవన్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం

ముగ్గురు అధికారుల బృందానికి బాధ్యతల అప్పగింత

అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రజలకు సూచన

## రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి

- హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్
- రక్షణ భూముల కోసం రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి
- రాజీవ్ రహదారి విస్తరణకు 83 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన సీఎం
- మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణంపై చర్చ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమై, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అవసరమైన రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించాలని కోరారు.మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే రాజీవ్ రహదారిపై ప్యాకేజీ జంక్షన్

- మిగతా 2 లో

## తెలంగాణ జిల్లాలకు భారీ వర్షసూచన

- ఉపరితల ఆవర్తన ప్రభావం
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలకు భారీ వర్షసూచన
- ఈ నెల 14 వరకు రాష్ట్రంలో భారీవర్షాలు కురిసే అవకాశం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేఅవకాశంఉందన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం



తెలంగాణలోని ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, - మిగతా 2 లో

## 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు'

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే
- రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని మోదీ,అమిత్ షాలకు లేదన్న ఖర్గే
- వాటిని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ
- ప్రధాని మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే
- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు



రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు.మరో

- మిగతా 2 లో

## ఫ్రాన్స్‌లో మిన్నంటిన ఉద్యమం

- కొత్త ప్రధానికి వ్యతిరేకంగా ఆందోళనలు
- ఇప్పటివరకు 200మందిని పైగా అరెస్ట్
- 80 వేలాదిమంది నిరసనకారులు పారిస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన రహదారులను దిగ్భందించారు
- వేల మందికి పైగా పోలీసులను మోహరింపు
- అవిశ్వాస తీర్మానం నెగ్గి ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరౌ దిగిపోవాల్సి వచ్చింది
- సెబాస్టియన్ లెకోర్నును కొత్త ప్రధానిగా అధ్యక్షుడు మేక్రాన్ నియమించారు



2 లో

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి!



2 లో

- నేపాల్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలకు మాజీ సీజే సుశీల కర్కీ అంగీకారం
- హింసాత్మక నిరసనలతో ప్రధాని కేపీ శర్మ ఓలీ మంగళవారం రాజీనామా
- గత రెండు రోజుల్లో చెలరేగిన అల్లర్లలో 25 మంది మృతి
- దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రకటించిన నేపాల్ సైన్యం
- అధ్యక్షుడి నివాసం, పార్లమెంటుపై నిరసనకారుల దాడి
- 24 గంటల తర్వాత తిరిగి తెరుచుకున్న ఖాట్మండు విమానాశ్రయం

# 'సూపర్‌సిక్స్ సూపర్‌హిట్'





- అనంతపురంలో 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' కార్యక్రమం
- 15 నెలల్లోనే హామీలు నెరవేర్చామన్న చంద్రబాబు
- ప్రజా శ్రేయస్సు కోసం ఐక్యంగా పని చేస్తామన్న పవన్
- రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకే కృషి చేస్తున్నాం
- అనంతపురం సభలో మాజీ సీఎం జగన్‌పై చంద్రబాబు తీవ్ర విమర్శలు
- దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు ఆటోమిత్ర పేరిట రూ.15000
- మెడికల్ కాలేజీలంటే తెలియని నాయకుడు అంటూ జగన్ పై సెటైర్లు
- 'రప్పా రప్పా' అంటూ రంకెలేస్తే చూస్తూ ఊరుకోబోమని ఘాటు హెచ్చరిక
- రాష్ట్రంలో హింసా రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ
- సీఎం, డిప్యూటీ సీఎం సహా పాల్గొన్న మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు



రామ రాజ్యంలో ప్రజలు పొందిన సుపరిపాలన అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమ ఇక రాళ్ల సీమ కాదన్న సీఎం రతనాల సీఎం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రినైనా తానూ సామాన్యుడినే - మిగతా 2 లో

## నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం

- మంత్రి నారా లోకేశ్
- నేపాల్‌లోని తెలుగు వారి కోసం ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- వారి రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం
- నేపాల నుంచి ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది
- సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమానికి వెళ్లాల్సిన లోకేశ్ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని నేపాల్‌లో చిక్కుకున్న వారిని తీసుకువచ్చేందుకు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు



నేపాల్‌లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.అనంతపురంలో సూపర్ సిక్స్–సూపర్ హిట్ కార్యక్రమానికి వెళ్లాల్సిన లోకేశ్, ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని నేపాల్‌లో చిక్కుకున్న వారిని తీసుకువచ్చేందుకు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సచివాలయం నుంచి నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారితో వీడియోకాల్‌లో మంత్రి

- మిగతా 2 లో

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ వేదికగా ఆటో డ్రైవర్లకు తీపి కబురు

- ఆటో డ్రైవర్లకు రూ. 15 వేలు
- దసరా నుంచి 'వాహన మిత్ర'అమలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.
- రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి
- ఈ స్కీమ్ వల్ల తాము నష్టపోతున్నామని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు



ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది.ఉచిత బస్సు ప్రయాణం వల్ల తాము నష్టపోతున్నామంటూ ఆవేదన చెందుతున్న ఆటో డ్రైవరన్నలకు ఉపశమనం కల్పిస్తూ ప్రకటన చేసింది. దసరా నుంచి 'వాహన మిత్ర'అమలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అనంతపురంలో నిర్వహించిన

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రైవేటు వైద్యంపై నియంత్రణ ఏది



మెరుగైన వైద్యం ప్రజల హక్కు. దీనిని ప్రజలకు అందించే బాధ్యత ప్రభుత్వాలది. కానీ దేశంలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో లేదు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 35 శాతం మందికి, దళిత%-%గిరిజనులకు 47 శాతం మందికి వైద్య ఆరోగ్య, సేవలు అందుబాటులో లేవని ప్రభుత్వాలే ఒప్పుకుంటున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 80 శాతం పైగా స్పెషలిస్టులు, అవసరమైన పరికరాలు, సదుపాయాలు, మందులు అందుబాటులో లేవనేది అనేక సర్వేల్లో వెల్లడైంది. సీజన్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన వందలాదిమందికి వైద్య సేవలు అందించే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని పర్యవేక్షించే నాథుడే లేడు. ప్రభుత్వ వైద్యుల స్పందన, హెల్త్ కేర్ ప్రజలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ వైద్యం మీద ప్రజలకు విశ్వాసం సన్నగిల్లి, రోగులు ప్రైవేటు బాట పడుతున్నారు.అన్ని రంగాల్లో మార్కెట్ శక్తుల ప్రాబల్యం పెరిగినట్లుగానే, వైద్యరంగంలో కూడా మార్కెట్ శక్తులు ప్రవేశించాయి. దీనివల్ల వైద్యుడు – రోగి సంబంధం పోయి, వైద్యం ఒక సరుకుగా మారింది. వైద్య రంగానికి సంబంధం లేనివారు కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ పేరుతో ప్రైవేట్ ఆస్పత్రులను నెలకొల్పుతున్నారు. వీటిలో లాభాపేక్ష తప్ప, సేవాభావం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఉదంతం ఇందుకు సజీవ సాక్ష్యం. ఈ సంతాన సాఫల్య కేంద్రం పిల్లలు లేని జంటల కోరికపై ఏ స్థాయిలో వ్యాపారం చేసిందో, ఎంత అనైతిక పద్ధతులను పాటించిందో విదితమే.80 శాతం ప్రజలు వైద్య సేవల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెడుతున్నారు. ఇవి రోగం స్థితి, రోగుల అనుమానాలు%-%భయాలను క్యాష్ చేసుకుంటున్నాయి. ఆస్పత్రుల్లో చేరిన రోగికి బంధువులకు మనోధైర్యాన్ని ఇచ్చే బదులు, మానసిక ఒత్తిడి పెంచి వారి నుంచి డబ్బు పిండుకుంటున్నారు. రోగనిర్ధారణ చేయవలసిన ల్యాబ్‌లు, డాక్టర్ అడిగినట్లుగా రిపోర్ట్స్ తయారు చేస్తున్నాయి. రోగ నిర్ధారణకు చేయాల్సిన టెస్టుల స్థానంలో రోగి నుంచి బిల్లు వసూలు చేసే లక్ష్యంగా అనవసరపు టెస్టులు చేస్తున్నారు. మాస్టర్ చెకప్‌ల పేరిట కార్పొరేట్ కంపెనీలు చేస్తున్న ప్రచారానికి మధ్యతరగతి ప్రజలు బాగా ఆకర్షితులవుతున్నారు.పేషెంటుకున్న వ్యాధిపై పోరాడే సందర్భంలో డాక్టర్ ప్రధాన వనరు ఔషధాలే. ఈ ఔషధాలపై డాక్టర్లదే నిర్ణయాధికారం. దీంతో వీరికి పార్టీలు, టూర్స్, ఖరీదైన గిఫ్టులు, సెమినార్స్ వంటివి ఎరవేసి సేవకులుగా మార్చుకుంటున్నాయి ఫార్మా కంపెనీలు. అందుకే డాక్టర్ రాసిన మందులు అనుబంధ ఫార్మసీలో తప్ప బయట ఎక్కడా దొరకవు. వారి ఆదాయాల కోసం అవసరం లేని మందులను కూడా రోగితో తినిపిస్తున్నారు. దీంతో రోగుల ఆరోగ్యం ప్రమాదకరమైన స్థితిలోకి చేరుతోంది.తెలుగు రాష్ట్రాలలో 40%-%50 సంవత్సరాల మధ్య గల మహిళల్లో ఎక్కువ మందికి గర్భసంచిలు లేవనేది సత్యమే. గర్భసంచికి ఏ చిన్న సమస్య వచ్చినా క్యాన్సర్ పేరిట భయాలు నెలకొల్పి ఆపరేషన్లు చేసి వాటిని తీసేస్తున్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గర్భిణీలకు నార్మల్ డెలివరీ చేయాలి. కానీ అనేక మంది గైనకాలజిస్టులు అధిక ఫీజుల కోసం తమ వద్ద చేరిన పేషెంట్లలో 90 శాతానికి పైగా సర్జరీలు చేసే బిడ్డల్ని తీస్తున్నారు. జిల్లాలో ఏ ఆస్పత్రిలో ఎంతమంది మహిళలకు సర్జరీలు జరిగాయో డేటా డీఎంహెచ్‌ఓ వద్ద ఉన్నా కూడా కనీసం వారిని ప్రశ్నించడం లేదు. అప్పుడే పుట్టిన బిడ్డపై కూడా రకరకాల భయాలు పెంచి, వారాల తరబడి బాక్సుల్లో పెట్టి డబ్బు దండుకుంటున్నారు. ఆస్పత్రుల్లో ధరల పట్టికను ప్రదర్శించాలి. కానీ ప్రదర్శించరు.వైద్య రంగంలో కమిషన్ల కక్కుర్తి విపరీతంగా పెరిగిపోయింది. లోకల్ ప్రాక్టీషనర్, అంబులెన్స్ డ్రైవర్, ఆటో డ్రైవర్, ఆస్పత్రి సిబ్బంది ఇలా అందరికీ పేషెంట్ చెల్లిస్తున్న అన్ని రకాల బిల్లుల నుంచి 30 నుంచి 40శాతం కమిషన్లు పంపుతున్నారు. కమిషన్ ఇవ్వని డాక్టర్లు ఆస్పత్రి మూత వేసుకోవడమే. ఈ కమిషన్ల దందాని అడ్డుకోకపోతే రోగులు మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. నైతిక విలువలు కలిగిన వైద్యులు, విలువలతో క్లినిక్ నడిపే పరిస్థితి లేదు. నైతిక విలువలను కాపాడే డాక్టర్లు ఈ రంగం నుంచి వెళ్ళిపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది.ప్రైవేటు వైద్యం వల్ల ఏటా ఆరు కోట్ల మంది పేదరికంలోకి జారిపోతున్నట్టు కేంద్ర ప్రభుత్వం గణాంకాలు విడుదల చేసింది. ఈ దోపిడీని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, ఓట్లు తెచ్చిపెట్టే నాలుగు పథకాలని ఆర్భాటంగా ప్రచారం చేసి పాలన కొనసాగించడం తప్ప. అందరికీ నాణ్యమైన, సమానమైన, పారదర్శకమైన విద్య, వైద్యాన్ని అందించే బాధ్యతకు హామీ పడటం లేదు. మానవత్వానికి, సేవకు మారుపేరైన ఈ వృత్తిలో ప్రస్తుతానికి అది లేదు. వైద్యులలో స్వీయ నియంత్రణ కరువవుతోంది. అవకతవకలను సరి చేయవలసిన యంత్రాంగం లేదు. ఈ అక్రమాలపై పాలకులు దృష్టి సారించి, పరిస్థితిని చక్కదిద్దాలి. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి ప్రైవేట్ వైద్యాన్ని నియంత్రించి, వైద్య రంగంలో జరుగుతున్న దోపిడీని సమూలంగా మార్పు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అందుకు పాలకులపై పౌర సమాజం ఒత్తిడిని పెంచాలి.

# 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్'

**మొదటిపేజీ తరువాయి** – అన్న చంద్రబాబు ఎమ్మెల్యేలు కూడా దర్జాలు, ఆర్భాటాలు వీడి సామాన్యుల్లా ప్రజలతో మమేకం కావాలని దిశానిర్దేశం చేశారు.రాయలసీమ రాజకీయ ముఖచిత్రం మారుతోందన్న సీఎం రాబోయే ఎన్నికల్లో ఆ ప్రాంతంలో 52కి 52 అసెంబ్లీ సీట్లు గెలిచితీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రప్పా రప్పా అని విర్రవీగినందుకే పులివెందులలో ప్రజలు వైఎస్సార్సీపీ బెండు తీసి పక్కన పెట్టాని గుర్తు చేశారు. అలానే దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు ఆటోమిత్ర పేరిట రూ.15000 ఆర్థిక సాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు.అనంతపుర వేదికగా సూపర్ 6 – సూపర్ హిట్ పేరిట నిర్వహించిన భారీ బహిరంగ సభ బంపర్ హిట్ అయ్యింది. నేల ఈనిందా అన్నట్లుగా జనసునామీ అనంతపురానికి పోటెత్తింది. మధ్యాహ్నం వరకూ అంతంతమాత్రంగా ఉన్న సభా వేదిక భోజనాల అనంతరం కేవలం అరగంట వ్యవధిలోనే ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. అభిమానుల ఉత్సాహాన్ని అదుపు చేయడం నేతలకు కష్టతరమైంది. సీఎం చంద్రబాబు సభా ప్రాంగణానికి వచ్చే సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఆయన కాన్వాయ్ మీదకు దూసుకొచ్చారు. అభిమానుల్ని నియంత్రించలేక పోలీసులు ఇబ్బంది పడ్డారు. పోలీసులను వారిస్తూ శ్రేణులకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు. విద్యుత్ స్తంభాలు ఎక్కి పార్టీ కండువాలు తిప్పుతూ అభిమానుల అత్యుత్సాహం ప్రదర్శించారు. కిందకు దిగాలని పవన్ కల్యాణ్, పయ్యావుల కేశవ్‌లు పదే పదే విజ్ఞప్తి చేశారు.ఆటోడ్రైవర్లకు రూ.15000 ఆర్థికసాయం: అభిమానుల చప్పట్లు, కేరింతల మధ్య గత 15 నెలల్లో అమలు చేసిన ప్రతీ పథకం సూపర్ హిట్ అంటూ సీఎం చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. అన్ని అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ప్రసంగం సాగింది. సంక్షేమం సూపర్ హిట్ అయ్యిందంటూ ప్రజలతోనే చెప్పిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎవరూ ఊహించని విధంగా ఆటోడ్రైవర్లకు రూ.15000 ఆర్థికసాయం ప్రకటించారు. వివిధ అంశాలపై దుష్ప్రచారం చేస్తున్న వైఎస్సార్సీపీకి గట్టి కౌంటర్ ఇచ్చారు.పార్టీ కార్యాలయాలు మూసుకుని సోషల్ మీడియా కార్యాలయాలు తెరుచుకున్నారని విమర్శనాస్త్రాలు సంధించారు. అహకారంతో విర్రవీగొద్దంటూ కూటమి ఎమ్మెల్యేలకు సుతిమెత్తగా చురకలంటించారు. కూటమి ఐక్యత గురించి సభా వేదికగా మరింత స్పష్టతనిచ్చారు. మళ్లీ వైకుంఠపాళి వద్దు, కూటమి ఉంటే ఏపీకి బంగారు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలు తెచ్చింది టీడీపీనే: రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ప్రభుత్వం టీడీపీనే అని తేల్చిచెప్పారు. 17 కాలేజీలు ఉంటే ఒక్క కాలేజీ మాత్రమే పూర్తి అయిందని చెప్పారు. అసెంబ్లీకి వస్తే మెడికల్ కాలేజీలపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పన్నులను తగ్గించడం వంటి మంచి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీని అభినందించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎన్ని కష్టాలున్నా చేస్తామని స్పష్టం చేశారు. పేదవాడి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు పెట్టామన్నారు. కాని గత ప్రభుత్వం పేదల పొట్టకొట్టి అన్న క్యాంటీన్లను మూసేసిందని మండి పడ్డారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం తెచ్చామని అలానే లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలయ్యేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం మనం ఇస్తున్న 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అని తెలిపారు. పేదల సేవలో' భాగంగా ప్రతీ నెలా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తూ పథకాన్ని సూపర్ హిట్ చేశామని అన్నారు.సూపర్ 6 పథకాలు సూపర్ హిట్: ప్రజల అండతో కొండనైనా బద్దలు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. యువత మేలుకోవాలని గత 14 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వెల్లడించారు. యువత భవితను బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత తమదన్నారు. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నదాత సుఖీభవ పథకం తెచ్చామని తెలిపారు. ఏ రైతుకూ యూరియా కొరత రాకుండా తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు.ఆర్థిక కష్టాలున్నా అండగా నిలిచాం కాబట్టే 'అన్నదాత సుఖీ భవ' సూపర్ హిట్ అయ్యిందని తెలిపారు. దీపం-2 పథకం ద్వారా ఉచితంగా ఏటా 3 సిలిండర్లు ఇస్తూ రూ.1704 కోట్లు ఖర్చు చేసి రూ.2.45 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు ఇచ్చామని వ్యాఖ్యా నించారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాం కాబట్టే 'దీపం 2' సూపర్ హిట్ అన్నారు. అందరి సహకారంతో సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ చేసి మాట నిలబెట్టుకున్నామన్నారు.సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు: సూపర్ 6 ప్రకటించినప్పుడు అసాధ్యం అంటూ అవహేళన చేశారని కాని అందరి అంచనాలు తలకిందులు చేస్తూ కోట్లాది మందికి లబ్ధి చేకూర్చామని సీఎం అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యేందుకు అండగా నిలిచిన అన్నదాతకు, స్త్రీశక్తు లకు, యువకిషోరాలకు వందనాలు తెలిపారు. ,ఎన్నికల కోసం ఓట్ల కోసం కాదని 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే అని వెల్లడిం చారు. బాధ్యతగా ప్రజల కు ఇచ్చిన హామీల అమలు చేయటమని వివరి ంచారు. గత పాల కులు ప్రజా వేదికను కూల్చి వేతతో విధ్వంసం మొదలు పెట్టి రాష్ట్రా న్ని అగాధంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. అవినీతి అక్రమాలు, అప్పు లు, తప్పుడు కేసులతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. పెట్టుబడుల్ని తరిమేసి పరిశ్ర మలు రాకుండా చేశారని 93 పథకా లను నిలిపే శారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం సూపర్ 6 – సూపర్ హిట్ బహిరంగ సభను బంపర్ హిట్ చేసి చూపించారని శ్రేణ ులను సీఎం చంద్ర బాబు అభినందించారు. అనుకున్న సమయానికి సభను ముగిం చడంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు వెళ్లేంత వరకూ ప్రజలు సభాప్రాంగణాన్ని వీడలేదు.

# నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం

**మొదటిపేజీ తరువాయి** – లోకేశ్ మాట్లాడారు.సుమారుగా 261 మంది: ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎస్ విజయానంద్‌తో మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఇప్పటివరకు 261 మంది తెలుగువారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు గుర్తించారు. నేపాల్‌లో చిక్కుకున్న బాధితులను రప్పించేలా చూడాలని సీఎస్‌ను లోకేశ్ కోరారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు విమానం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులను స్వస్థలాలకు చేర్చేందుకు జిల్లాల వారీగా వివరాలు అధికారులు సేకరించారు. నేపాల్ ఎంబసీ, విదేశాంగశాఖ అధికారులతో నిరంతరం చర్చలు జరిపారు. కాఠ్‌మాండూలో మంగళగిరి వాసులు: ఏపీభవన్ అధికారులతో సీఎం కార్యాలయ అధికారి కార్తికేయ మిశ్రా సంప్రదిస్తున్నారు. పవన్ ఆదేశాలతో నేపాల్ బాధితులతో శ్రీనివాసరావు, రామకృష్ణ సమన్వయం చేశారు. కాఠ్‌మాండూలో 8 మంది మంగళగిరి వాసులు చిక్కుకున్నారు. నేపాల్‌లోని పశుపతి ఫ్రంట్ హోటల్‌లో మంగళగిరి వాసులు తలదాచుకున్నారు. మంగళగిరికి చెందిన హేమసుందర్, నాగలక్ష్మితో వీడియోకాల్ మాట్లాడారు. నిన్న తమ బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. హోటల్‌లో మరో 40 మంది తెలుగువారు తలదాచుకున్నట్లు బాధితులు వెల్లడించారు. కాఠ్‌మాండూలోని హోటల్‌లో విశాఖకు చెందిన 81 మంది తెలుగు ప్రజలు తలదాచుకున్నారు. విశాఖకు చెందిన రోజారాణితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏపీ ప్రజలను క్షేమంగా తీసుకొచ్చే బాధ్యత మాదని భరోసా ఇచ్చారు. విదేశాంగశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ప్రతి రెండు గంటలకోసారి సంప్రదిస్తామని తెలిపారు. కాఠ్‌మాండూ నుంచి విశాఖకు విమానం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు.కాఠ్‌మాండూ విమానాశ్రయానికి కిలోమీటరు దూరంలోని హోటల్‌లో ఉన్నట్లు వెల్లడించారు. వైద్య, మౌలిక సౌకర్యాల సంస్థ ఛైర్మన్ టచ్‌లో ఉంటారని తెలిపారు.ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, అధికారులతో లోకేశ్ సమీక్షించారు. ఈ సమీక్షలో కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మి పాల్గొన్నారు. 261 మంది తెలుగువారు నేపాల్‌లో చిక్కుకున్నట్లు అధికారులు వివరించారు. ఏపీ వాసులు రాష్ట్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. నిరంతరం విదేశాంగశాఖ అధికారులతో ఏపీ అధికారులు సంప్రదిస్తున్నారు.

# 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు'

**మొదటిపేజీ తరువాయి** – ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు."ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."అటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్? ఎంపీ మనీశ్? తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్?కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి

# తెలంగాణ జిల్లాలకు భారీ వర్షసూచన

**మొదటిపేజీ తరువాయి** –

జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 14వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపు, ఎల్లుండి ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది.కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. అలాగే హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచి ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవా సులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో రహదారులపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల వర్షానికి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. చేవెళ్ల పట్టణ కేంద్రంలో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారింది. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను వరద ముంచెత్తి ఆవరణ మొత్తం వర్షపునీళ్లు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అలాగే యూసఫ్‌గూడ, మధురానగర్, అమీర్‌పేట్, ఎస్‌ఆర్ నగర్, ఎర్రగడ్డ, సనత్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. సైదాబాద్, సరూర్‌నగర్, సంతోష్‌నగర్, పాతబస్తీ, బహదూర్ పుర, కిషన్ బాగ్, పురానపుల్, జూ పార్క్, మెహదీపట్నం, రేతి బౌలి, ఖైరతాబాద్, పంజాగుట్ట, మలక్‌పేట, కుత్బుల్లాపూర్, కొంపల్లి, సుచిత్ర, గుండ్లపోచంపల్లి, జీడిమెట్ల, సూరారం, జగద్గిరిగుట్ట, నాగా రం ప్రాంతాల్లో వర్షం పడుతోంది. ఈ వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఫ్రాన్స్‌లో మిన్నంటిన ఉద్యమం

**మొదటిపేజీ తరువాయి** –

ఫ్రాన్స్‌లో కొత్త ప్రధానమంత్రికి వ్యతిరేకంగా బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమం మిన్నంటింది. వేలాదిమంది నిరసనకారులు పారిస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. ట్రైర్లను అడ్డుపెట్టి నిప్పటించారు. రెన్నెస్‌లో బస్సును దగ్ధం చేయడంతో ఓ విద్యుత్ సరఫరా లైన్ దెబ్బతిని రైళ్లన్నీ నిలిచిపోయాయి. పరిస్థితి చేయి దాటడంతో ఫ్రెంచ్ ప్రభుత్వం 80 వేల మందికి పైగా పోలీసులను మోహరించి ఆందోళనలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. నిరసనకారులపైకి భద్రతాబలగాలు భాష్పవాయుగోళాలు, జలఫిరంగులను ప్రయోగించి చెదరగొట్టారు. ఇప్పటివరకు 200మందిని పైగా అరెస్ట్ చేశారు. ఆందోళనకారులు పోలీసుల బారికేడ్లను చీల్చుకుని ముందుకుసాగారు. పలు చోట్ల వారిపై రాళ్లదాడి చేశారు.పశ్చిమ నగరమైన రెన్నెస్‌లో ఒక బస్సుకు నిప్పు పెట్టారని, నైరుతిలో ఒక లైన్‌లో విద్యుత్ లైన్ దెబ్బతినడం వల్ల రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయని అంతర్గత మంత్రి బ్రూనో రిటైల్లూ తెలిపారు. నిరసనకారులు తిరుగుబాటు వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గి ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరౌ దిగిపోవాల్సి వచ్చింది. దీంతో సెబాస్టియన్ లెకోర్నును కొత్త ప్రధానిగా అధ్యక్షుడు మేక్రాన్ నియమించారు. దీంతో ఫ్రాన్స్ ప్రజలు ఎన్‌క్రిప్ట్ చేసిన చాట్‌ల ద్వారా ఉద్యమ ప్రచారం చేసి బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమం బాటపట్టారు.వాస్తవానికి ఈ బ్లాక్ ఎవ్రీతింగ్ ఉద్యమ వేసవిలోనే సోషల్? మీడియా వేదికగా ప్రారం భమైంది. ఇందులో నిరసనలు, సమ్మెలు, దిగ్బందనాలు చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇంధన ధరల పెంపును నిరసిస్తూ పసుపు చొక్కాలు ధరించిన కార్మికులు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద కూర్చుని ఆందోళన చేపట్టారు. మెక్రాన్ నాయకత్వంపై ఆగ్రహం, రాజకీయ, సామాజిక అన్యాయానికి గురైన వర్గాల్లో ఈ ఉద్యమం వేగంగా వ్యాప్తి చెందింది.

అయితే, ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నది ఎవరనే విషయం మాత్రం ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. అంతకుముందు ఫ్రాన్స్‌లో ప్రధానమంత్రి ఫ్రాన్సువా బేరూ నాయకత్వంలోని మైనారిటీ ప్రభుత్వం సోమ వారం ఓడిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో జరిగిన ఓటింగులో ప్రభుత్వానికి అనుకూలంగా 194 మంది సభ్యులు, ప్రతికూలంగా 364 మంది ఓటు వేశారు. ఫలితంగా ప్రధాని బేరూ, అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌కు రాజీనామా సమర్పించక తప్పని పరిస్థితి నెలకొంది. 74 సంవత్సరాల బేరూ గతేడాది డిసెంబరులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, బేరూ ఓడిపోతారని అందరూ భావించినా ఇంత ఘోర పరాజయానికి గురవుతారని ఎవరూ అను కోలేదు! సొంత పార్టీలోనే కొందరు ఆయనకు ఓటేయలేదని తెలుస్తోంది. బేరూ పరాజయం ఫ్రాన్స్ రుణ సంక్షోభాన్ని పరిష్కరించబోదని అధికార పార్టీ సభ్యుడొకరు అభిప్రాయపడ్డారు. కాగా, ఇప్పటికే బడ్జెట్ సమ స్యలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజా పరిస్థితి, అమెరికా అధ్యక్షుని విధానాల్లో గందరగోళం కారణంగా ఫ్రాన్స్ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో తాజాగా స్వదేశంలోనూ ఆందోళనలు ప్రారంభ మయ్యాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి ఫ్రాన్స్‌లో అనిశ్చితి రాజ్యమేలనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై దృష్టి

**మొదటిపేజీ తరువాయి** – నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అత్యవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ మార్గంలో ప్రయాణం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన మెహదీపట్నం రైతుబజార్ వద్ద పాదచారుల సౌకర్యార్థం స్కై వాక్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీనికి కూడా కొంత రక్షణ భూమిని కేటాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో తెలంగాణలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ¤

# నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో సహాయక కేంద్రం

**మొదటిపేజీ తరువాయి** – నేపాల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో పలువురు తెలంగాణవాసులు అక్కడ చిక్కుకుపోవడంతో, వారికి సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సహాయ కేంద్రం బాధ్యతలను ముగ్గురు అధికారుల బృందానికి అప్పగించింది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం తెలిపింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మాండ్‌లోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది.నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ వాసులు చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చు. వందన, రెసిడెంట్ కమిషనర్, ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ ๐91 9871999044, రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ ๐91 9643723157, హెచ్ చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి ๐91 9949351270.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి!

**మొదటిపేజీ తరువాయి** – తీవ్ర రాజకీయ సంక్షోభం, హింసాత్మక ఘర్షణలతో అట్టుడుకుతున్న నేపాల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ అంగీకారం తెలిపారు. భారత టీవీ ఛానెల్ సీఎన్ఎన్ న్యూస్18తో మాట్లాడుతూ తాను ఈ ప్రతిపాదనను ఆమోదించినట్లు ఆమె స్వయంగా ధ్రువీకరించారు. తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కి నాయకత్వంపై ఆందోళనకారులతో చర్చలు జరగగా, వారు అంగీకరించారు. దేశంలో 'జెన్ జెడ్' బృందం నేతృత్వంలో జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. గత రెండు రోజులుగా చెలరేగిన ఈ అల్లర్లలో ముగ్గురు పోలీసులు సహా కనీసం 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు. రెండు రోజుల క్రితం పార్లమెంటు భవనం ఎదుట భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో 19 మంది యువకులు మరణించారు.నిరసనకారులు అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ సహా పలువురు అగ్ర రాజకీయ నాయకుల ఇళ్లపై దాడులు చేసి, పార్లమెంటు భవనాన్ని ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో నేపాల్ సైన్యం రంగంలోకి దిగింది.కాగా, హింసాత్మక ఘటనల కారణంగా 24 గంటల పాటు మూతపడిన ఖాట్మండు విమానాశ్రయాన్ని తిరిగి తెరిచారు. సుశీల కర్కీ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా దేశంలో నెలకొన్న అనిశ్చితికి తెరపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ వేదికగా ఆటో డ్రైవర్లకు తీపి కబురు



**మొదటిపేజీ తరువాయి** – సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడారు. దసరా రోజున ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.ఇటీవలే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ స్కీమ్ వల్ల తాము నష్టపోతున్నామని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. ఉచితంగా మహిళలంతా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, తమకు బాడుగల లేక ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు వాహన మిత్ర అమలు చేసి ఆర్థికంగా అండగా నిలబడాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు అనంతపురం సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభ వేదికగా ఆటో డ్రైవర్లకు తీపి కబురు అందించారు.

# చాకలి ఐలమ్మ పోరు మరవలేము



**మహేశ్వరం, తెలంగాణ సేన: :** మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామం లో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుల్లూరి రాజు, అమీర్‌పేట్ గ్రామ పెద్దలు. అమీర్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్ గారు, మరియు అమీర్‌పేట్ గ్రామ మాజీ,ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ గారు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ బస్వా యాదయ్య చెనయ్య,సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య మాజీ వాడు సభ్యులు బసవ యాదయ్య మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, అమీర్పేట్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోలా బాలరాజ్, మరియు అమీర్‌పేట్ గ్రామ మాజీ 6వ వార్డు మెంబర్ సభ్యులు బ్యాగరి రాజు, వివిధ కుల సంఘాల పెద్దలు, రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్య, చాకలి సత్తయ్య, చాకలి రామచంద్రి, చాకలి బిక్షపతి, చాకలి శ్రీను, చాకలి మహేష్, చాకలి రవి, చాకలి అనిల్ కుమార్, చాకలి బాలకృష్ణ రజకులు చాకలి సామయ్య చాకలి జంగయ్య,చాకలి ప్రభు చాకలి మహేష్ చాకలి అంజయ్య, ఈ యొక్క కార్యక్రమంలో తదిరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి



**వేములవాడ, సెప్టెంబర్ 10 (తెలంగాణ సేన):** ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై వారి చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ,వీరనారి చాకలి ఐలమ్మ గారు భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడి, తెలంగాణ ప్రజల పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుల కనికే తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత,తెలంగాణ ఉద్యమకారిని,తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళా చైతన్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, బింగి మహేష్, చంద్రగిరి శ్రీనివాస గౌడ్, చిలుక రమేష్, సాయిని అంజయ్య, తోటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం



**ముధోల్, సెప్టెంబర్ 10 (తెలంగాణ సేన న్యూస్ ):** వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయాలను కొనసాగించాలని రజక సంఘ సభ్యులు, నాయకులు అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన ముధోల్ లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ.. తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు రోళ్ళ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసి దేవోజీ భూమేష్ , మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, నాయకులు తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి,సపటోల్ల పోతన్న, మోహన్ యాదవ్,జీవన్, బత్తినోళ్ళ సాయి, మైత్రి సాయినాథ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్ దర్బార్, రజక సంఘం సభ్యులు మహేష్,నరేష్ ,బాలు,రాము,భోజన్నభీమేష్ ,తో పాటు తదితరులు పాల్గొన్నారు

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి...



**వేములవాడ, సెప్టెంబర్ 10 (తెలంగాణ సేన) :** తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ గారి నేడు 40 వ వర్ధంతి సందర్భంగా,బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ నేతలు నిర్వహించి ,చిత్ర పటానికి పూల మాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,పోరాడి,తెలంగాణ ప్రజల పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుల కనికే తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత,తెలంగాణ ఉద్యమకారిని,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని,నాటి సమస్యలపైన ఐలమ్మ పోరాటం చేసినట్లుగా,తనను ఆదర్శంగా తీసుకోని,ఐలమ్మ స్ఫూర్తితో,నేటి సమస్యలైన బడుగు బలహీనవర్గాలు,అట్టడుగు వర్గాలు,దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వర్గాల అభున్నతికై బీసీ నేతలు కృషి చేయాలని నరేందర్ అన్నారు. కార్యక్రమంలో మెరుగు జల బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు,మల్యాల దేవయ్య జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి,జిల్లా బీసీ నేతలు అంబాటి సంతోష్,కనపర్తి సుధాకర్,ఉయ్యాల భూమయ్య గౌడ్,సీహెచ్.రామస్వామి గౌడ్,కుంభం రవి,ముదాం తిరుపతి,బుర్గుపెల్లి రామస్వామి, మొగిలోజు సత్యం, ఎట్టెం సాయికృష్ణ,నాగరాజు, మ్యాన రాజేష్,అన్నారపు ఇస్తారి,దూడం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# 12న జిల్లా యోగాసన పోటీలు



**తానూర్:సెప్టెంబర్ 10:తెలంగాణ సేన న్యూస్. :** యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 12న శుక్రవారం తానుర్ మండల కేంద్రంలోని డిస్కవరీ డ్రీమ్స్ స్కూల్ లో జిల్లాస్థాయి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కదమ్ మోహన్ రావు పటేల్, జనరల్ సెక్రటరీ ఉప్పు రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలలో 8 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయస్సు ఉన్న స్త్రీ పురుష అభ్యర్థులు పాల్గొనవచ్చని సూచించారు, పాల్గొనే అభ్యర్థులు వయస్సు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9640463434ఈ నంబర్ ని సంప్రదించాలని తెలిపారు

# సీపీఐ (మావోయిస్ట్) పార్టీ 21వ వ్యవస్థాపక వార్షికోత్సవం



**హైదరాబాద్,తెలంగాణ సేన న్యూస్:** సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవాత్మక ఉత్సాహంతో సిపిఐ (మావోయిస్ట్) పార్టీ 21వ వ్యవస్థాపక వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ విడుదల చేసిన ఓలేఖలో పేర్కొంది. పార్టీ, పి ఎల్ జి ఏ, ఐక్యత మరియు విప్లవాత్మక ఉద్యమాన్ని రక్షించడానికి మరియు విప్లవ వ్యతిరేక 'ఆపరేషన్ కౌగర్' వైఫల్యాన్ని నిర్ధారించడానికి వర్గ పోరాటం మరియు గెరిల్లా యుద్ధంలో ప్రజలను ఏకం చేయండి అని, శత్రువులకు పార్టీని అజేయంగా చేయండి అని తెలపడం జరిగింది. విప్లవ ఉద్యమం యొక్క వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి పార్టీ శక్తి మరియు బలాన్ని పెంచండి. పార్టీ, PLGA, స్థానిక సంస్థలు మరియు విప్లవాత్మక ప్రజలకు కేంద్ర కమిటీ హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తుంది.

**ప్రియమైన సహచరులు మరియు ప్రజలు,**

గత సంవత్సరం, విప్లవ వ్యతిరేక 'ఆపరేషన్ కౌగర్' సందర్భంగా పార్టీ మరియు %ూా+ూా% దళాలు, స్థానిక సంస్థలు మరియు విప్లవాత్మక ప్రజల ద్వారా మేము బలమైన ప్రతిఘటనను ప్రదర్శించాము. ఆ సాహసోపేతమైన చొరవలో పాల్గొన్న అందరు పార్టీ కార్యకర్తలు, %ూా+ూా% సభ్యులు, స్థానిక నాయకులు మరియు విప్లవాత్మక ప్రజలకు కేంద్ర కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తుంది.

పార్టీ, పిఎల్‌జిఎ, ఐక్యత మరియు విప్లవాత్మక ఉద్యమాన్ని కాపాడటం ద్వారా, విప్లవ వ్యతిరేక 'ఆపరేషన్ కౌగర్'ను అడ్డుకోవడం మరియు శత్రువు ముందు పార్టీని అజేయంగా స్థాపించడం ద్వారా - ఇవన్నీ విప్లవాత్మక ఉద్యమం యొక్క వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి సాధ్యమయ్యే మార్గాలు. ఈ సంవత్సరం లోపు కొత్త ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యాన్ని సాధించడానికి, పార్టీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కామ్రేడ్ బాస్వరాజు (నంబాల కేశబరావు) మరియు ఇతర కేంద్ర కమిటీ సభ్యులు కౌగర్ యుద్ధంలో శత్రువుల దాడిలో తమ ప్రాణాలను త్యాగం చేశారని కేంద్ర కమిటీ ప్రత్యేకంగా పేర్కొంది. జిల్లా మరియు ఏరియా కమిటీ సభ్యులు, పార్టీ మరియు పిఎల్‌జిఎ సభ్యులు మరియు విప్లవాత్మక వ్యక్తులు సహా మొత్తం 366 మంది సహచరులు అమరులయ్యారు. ఫిలిప్పీన్స్ కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ లూయిస్ జలందాని 90 సంవత్సరాల వయసులో అమరులయ్యారు. అమరవీరులందరికీ కేంద్ర కమిటీ వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తుంది మరియు వారి గొప్ప లక్ష్యంలో స్థిరంగా ఉంటామని ప్రమాణం చేస్తుంది.

**ప్రియమైన కామ్రేడ్స్ మరియు ప్రజలారా,**

1972లో, పార్టీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కామ్రేడ్ చారు మజుందార్ పోలీసుల చేతిలో హత్యకు గురయ్యారు. 53 సంవత్సరాల తర్వాత, మొదటిసారిగా, పార్టీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమరవీరుడయ్యాడు. నక్సల్బరీ మరియు శ్రీకాకుళం యుద్ధాలలో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ మరియు కేంద్ర మరియు రాష్ట్ర కమిటీల సభ్యులు ఒక సంవత్సరం లోపల అమరులయ్యారు. ఈ పరిహారం భారత విప్లవాత్మక ఉద్యమంపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఈ ప్రభావాన్ని అధిగమించడం మన బాధ్యత.

కోగర్ యుద్ధంలో నష్టాలు ఉన్నప్పటికీ, పార్టీ తన విశ్వాసాన్ని మరియు మానవశక్తిని కొనసాగిస్తోంది. నష్టాలకు కారణాలను గుర్తించడం ద్వారా, ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా రాజకీయ మరియు సైనిక వ్యూహాలను అమలు చేస్తున్నారు.

ప్రపంచ విప్లవ చరిత్ర నుండి రష్యా, చైనా విప్లవాలు సరైన రాజకీయ మరియు సైనిక వ్యూహాలను అనుసరించడం ద్వారా ప్రారంభ వైఫల్యాల తర్వాత విజయం సాధించాయని చూడవచ్చు. నక్సల్బరీ మరియు శ్రీకాకుళం యుద్ధాలలో కూడా మా పార్టీ ఈ పద్ధతిని అనుసరిస్తోంది మరియు పురోగతి సాధిస్తోంది.

గెరిల్లా యుద్ధం, కేంద్ర వ్యూహాన్ని సరిగ్గా అమలు చేయనందున పార్టీ, పి ఎల్ జి ఏ మరియు స్థానిక సంస్థలు కౌగర్ యుద్ధంలో నష్టపోయాయి. పెద్ద ప్రాంతంలో బలగాలను పంపిణీ చేయడం ద్వారా ప్రస్తుత పరిస్థితిని కేంద్రీకృత మరియు వికేంద్రీకృత కార్యకలాపాల ద్వారా పరిష్కరించబడుతున్నాయి.

## కేంద్ర కమిటీ ఈ క్రింది విధంగా నిర్దేశిస్తుంది:

1. పార్టీ, పిఎల్‌జిఎ మరియు స్థానిక సంస్థలను రక్షించడానికి మరియు 'ఆపరేషన్ కౌగర్'ను అడ్డుకోవడానికి కార్యకలాపాలు నిర్వహించడం. 2. విప్లవాత్మక ప్రజా సంస్థలు మరియు ప్రజలను నిర్వహించడం. 3. నష్టం మరియు శత్రువు ప్రభావాన్ని నివారించడానికి. 4. లంపన్ మరియు ప్రతి-విప్లవాత్మక కార్యకలాపాలను నిరోధించడం.5. శత్రువుకు అజేయమైన పార్టీని స్థాపించడం.6. బలం ప్రకారం గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించడం.

7. సామ్రాజ్యవాదం, దోపిడీ పెట్టుబడిదారులు మరియు భూస్వాములకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయడం.8. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడటం. 9. మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని సుసంపన్నం చేయడం.

10. భారత నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని బలోపేతం చేయడం.11. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ)ను బలోపేతం చేయడం.12. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)ను బలోపేతం చేయడం.

# గుండెపోటుతో ముధోల్ యువ గాయకుని హఠాన్మరణం

## -కుటుంబీకులతో శుభకార్యం కోసం కరీంనగర్ పయనం



**ముధోల్, తెలంగాణ సేన న్యూస్:** ముథోల్ నియోజక వర్గ కేంద్రానికి చెందిన ముప్పిడి కిషోర్ (32) హైదరాబాద్ లో పలు ఆర్కెస్ట్రా బృందాలలో గాయకుడి పాటలు పడుతూ, ప్రైవేట్లో ఉద్యోగం చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. గతేడాది అక్టోబర్ మాసంలో వివాహం చేసుకున్న ఈ యువ గాయకుడికి రెండు నెలల కుమారుడున్నారు. అయితే రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో తమ సమీప బంధువుల ఇంట్లో జరిగిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను హైదరాబాద్ నుంచి ముధోల్ కు వచ్చాడు. అక్కడి నుంచి తన తల్లి, భార్య,కుమారుడు, ఇతర కుటుంబీకులతో కలిసి సోమవారం జగిత్యాలకు వెళ్లాడు. అక్కడి నుంచి మంగళవారం రాత్రి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇతర సమీప బంధువుల ఇంటికి వెళ్లి వారందరితో ఉల్లాసంగా, ఉత్సహంగా కాలం గడి పాడు. తల్లి ఇతర కుటుం బీకులను ముథోల్ దింపి హైదరాబాద్లో ఈ వేంట్ పాల్గొనేందుకు గాను వెళ్లేందుకు రాత్రి ఏర్పాట్లు పూర్తి చేసుకొని అందరితో కలిసి అక్కడే నిద్ర పోయాడు. బుద వారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ముప్పిడి కిషోర్ గుండెపోటు బారిన పడ్డాడు. ఒక్కసారిగా గట్టిగా కేకలు వేస్తూ అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఇది గమనించిన తల్లి, భార్యతో పాటు బంధు గణం ఒక్కసారిగా తేరుకొని అపస్మారక స్థితికి చేరుకున్న బాధితుడిని కాపాడుకునేందుకు అన్ని విదాలుగా ప్రయత్నాలు చేశారు. హుటహూటిన కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచాడు. కళ్లముందే భర్తను కోల్పోయిన భార్య, కుమారుడిని కోల్పోయిన తల్లి రోదనలు అరణ్యరోదనలుగా మిగిలాయి. వారిద్దరు మృతదేహంపై పడి రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది. మధ్యాహ్నం వేళలో ముప్పిడి కిషోర్ మృతదేహన్ని ముదోల్ కు తరలించి సాయంత్రం వేళలో అంత్యక్రియలు నిర్వహించారు. ముథోల్ కేంద్రంలో అందరివాడిగా పేరుగడించిన ముప్పిడి కిషోర్ హఠన్మారణంతలో వి పాదచాయలు అలుముకున్నాయి. ఆయనతో తమకున్న అనుంబంధాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ మిత్రులు, బందువులు కన్నీంటి పర్యంతమయ్యారు. ఏ నోట విన్న ఎంతటి ఘోరం జరిగిపాయే అనే మాటలే వినిపించాయి. భార్య, రెండు నెలల కుమారుడిని చూస్తూ అందరూ దుఖ సాగరంలో మునిగిపోయారు.

# విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారీ ర్యాలీ

## విద్యార్థులతో కలిసి ఆర్ డి ఓ కు వినతిపత్రం అందజేత

## వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట తెలంగాణ సేన :** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్పులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు పైన ఆధారపడి విద్యను చదువుకుంటున్నారు. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు 2023 ఆగష్టు - సెప్టెంబర్ 2025 మార్చి నెల వరకు ప్రభుత్వం ఎదురు చేసిన బకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 800 కోట్లపై చిలుకు పెండింగ్లో ఉన్నాయని నేటికీ వాటికి మోక్షం కలగడం లేదని అన్నారు. ఇంకా మంజూరు కానీ ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యలు విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పెండింగ్ లో ఉన్న బకాయిలను ఈ సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి 2026 మార్చి సంవత్సరానికి గాను 12 నెలల్లోనే బకాయిలు విడతల వారిగా పూర్తి చేస్తామని ప్రకటించి 6 నెలలు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయక పోవడం దారుణం అని అన్నారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నర్సంపేట ఆర్ డి ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి, ఆచార్య విద్యా సంస్థల చైర్మన్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా నాయకులు తరిగొప్పుల మల్లేష్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెట్టబోయిన రఘు, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల



శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు గోపగాని నాగరాజు, జనరల్ సెక్రటరీ చామంతుల రమేష్, చెన్నారావుపేట మండల యూత్ అధ్యక్షులు బోనగిరి శరత్, కార్యదర్శి గొర్రె వంశీ లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు

## మంత్రి జూపల్లి

**బాసర:సెప్టెంబర్ 10, తెలంగాణ సేన న్యూస్.:** బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం బాసర పర్యటనలో భాగంగా మంత్రి క్యాంపస్‌ను సందర్శించి, సుమారు రూ.1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం, కూచిపూడి, సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

**సమస్యలు సహజం.. అధిగమించాలి.**

నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి. జీవితంలో ఒడిదొడుకులు సహజమని, విఫలమైతే ఆగిపోవడం కాదు.. మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు. మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి





సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# పరీక్ష రద్దే మార్గమా.. టీజీపీఎస్సీ నిబంధనల ప్రకారం రీవాల్యూయేషన్‌కు అవకాశమే లేదు

**పునఃమూల్యాంకనంతో కొత్త చిక్కులు**

**రీ ఎగ్జామ్‌కు నిరుద్యోగుల డిమాండ్**

**రద్దు చేయడమే సరైనదన్న నిపుణులు**

**నేడు కమిషన్ భేటీలో తుది నిర్ణయం**

టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దడమా? లేక మళ్లీ మెయిన్స్ పరీక్షలు నిర్వహించడమా? ఇది ఇప్పుడు టీజీపీఎస్సీ ముందున్న అతిపెద్ద సవాల్. 'మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దండి.. లేదా పరీక్షలు పెట్టండి' అంటూ హైకోర్టు తాజా తీర్పుపై ఈ సంశయం నెలకొన్నది. టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దడమా? లేక మళ్లీ మెయిన్స్ పరీక్షలు నిర్వహించడమా? ఇది ఇప్పుడు టీజీపీఎస్సీ ముందున్న అతిపెద్ద సవాల్. 'మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దండి.. లేదా పరీక్షలు పెట్టండి' అంటూ హైకోర్టు తాజా తీర్పుపై ఈ సంశయం నెలకొన్నది. టీజీపీఎస్సీ నిబంధనలు రూల్-3 (9) (డీ) ప్రకారం రీవాల్యుయేషన్‌కు ఆస్కారమే లేదు. హైకోర్టు మాత్రం పున:మూల్యాంకనం చేయాలని తీర్పునిచ్చింది. ఒకసారి మూల్యాంకనం చేశాక, మరోసారి చేయవచ్చా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మెయిన్స్‌ను రద్దు చేయడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. యూపీఎస్సీ కూడా రీ వాల్యుయేషన్ చేయడంలేదని, టీజీపీఎస్సీ కూడా రీ వాల్యుయేషన్ చేస్తే కొత్త చిక్కులు కొని తెచ్చుకున్నట్టేనని వారు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. రీ వాల్యుయేషన్ చేస్తే మళ్లీ కేసులు, వివాదాలు ముసిరే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా పరీక్షలను రద్దుచేయడమే శ్రేయస్కరం అని, మాడరేషన్ అంత సులభంకాదని నిపుణులు సూచిస్తున్నారు.



**రీ వాల్యుయేషన్ సాధ్యమేనా?**

గ్రూప్-1మెయిన్స్ జవాబుపత్రాలనురీ వాల్యుయేషన్ చేయడం సులభమేనా?అన్నప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను దాదాపు 21 వేల మంది అభ్యర్థులు రాశారు. ఒక్కో అభ్యర్థి 7 పేపర్ల చొప్పున పరీక్షలు రాశారు. అంటే దాదాపు 1.47లక్షల సమాధాన పత్రాలు ఉంటాయి. కమిషన్ నిబంధనల ప్రకారం జవాబుపత్రాలను ఇద్దరువాల్యుయేటర్లచేత మూల్యాంకనం చేయించారు. ఆ తర్వాత మార్కుల్లో 15 శాతం తేడాలుంటే మూడోసారి మూ ల్యాంకనం చేయించారు. ఒకవేళ మళ్లీ మూల్యాంకనం చేసినా గతంలో వేసిన మార్కుల ప్రభావం పడుతుందని అభ్యర్థులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. మార్కుల్లో పెద్ద తేడా ఉండదని, మళ్లీ అన్యాయమే జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బధవారం ప్రత్యేకంగా భేటీ కానున్నది.

**మాడరేషన్ అంటే ఇదే!**

హైకోర్టు తీర్పులో మాడరేషన్ అన్న పదాన్ని వినియోగించింది. జవాబుపత్రాల మూల్యాంకనంలో వివక్షకు తావు లేకుండా రాసిన జవాబు పత్రాలను ప్రామాణికంగా తీసుకుని సమాన న్యాయం చేయడమే మాడరేషన్. తెలుగు, ఇంగ్లిష్ అన్న తేడాల్లేకుండా సమన్యాయం చేయడమే ఈ పద్ధతి ముఖ్య ఉద్దేశం. సహజంగా మూల్యాంకనంలో ఒక్కో వాల్యుయేటర్ ఒక్కో రకంగా మార్కులు వేస్తారు. ఈ క్రమంలో తెలుగు, ఇంగ్లిష్ మీడియం వారిలో ఎవరో ఒకరికి అన్యాయం జరుగుతుంది. ఇలాంటి అన్యాయానికి తావులేకుండా రాసిన కంటెంట్ ఆధారంగా మార్కులేయడమే మాడరేషన్ అని నిపుణులు చెప్తున్నారు

# ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాం



రాష్ట్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నామమాత్రపు అధికారాలతో ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారు. కాంగ్రెస్‌ప్రభుత్వహయాంలో ఎలాంటి కార్యక్రమాలుచేయలేకఅనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని వారు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో మార్కెట్‌కమిటీ చైర్మన్లు నామమాత్రపు అధికారాలతో ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోఎలాంటికార్యక్రమాలుచేయలేకఅనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం గౌరవాధ్యక్షుడు చిలుక మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి తదితరులు మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రస్తుత నిబంధనలను మార్చడం ద్వారా మార్కెట్ కమిటీ చైర్మన్లకు అధికారాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ వర్తింపచేయాలని వినతిపత్రం సమర్పించారు. మార్క్‌ఫెడ్ ఉద్యోగులకు మెమోలుమార్క్‌ఫెడ్‌లో సమయానికి ఆఫీసుకురాని 13మంది ఉద్యోగులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి మెమోలు జారీ చేశారు. ఇందులో ముగ్గురు రెగ్యులర్ ఉద్యోగులు కాగా, మరో 10 మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నట్టుగా తెలిసింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం కోఠి జాంబాగ్‌లోని మార్క్‌ఫెడ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఐదారుగురు మినహా.. ఇతరులు రాకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. సుంకాల ఎత్తివేత దారుణంఅమెరికా నుంచి పత్తి దిగుమతులపై సుంకాన్ని ఎత్తివేయడం దారుణమని, ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు

# మేడారంలో సాంచీ స్థూపం ఆనవాళ్లా?

మేడారంలో ఆదివాసీ సం ప్రదాయాలకు విరుద్ధంగా గద్దెల మార్పిడి జరుగుతుందని ఆదివాసీ సంఘాలు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. /తాడ్వాయి: మేడారంలో ఆదివాసీ సంప్రదాయాలకు విరుద్ధంగా గద్దెల మార్పిడి జరుగుతుందని ఆదివాసీ సంఘాలు సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఆదివాసీ పెద్దలు, సంఘాలు, తలపతుల అభిప్రాయాలు తీసుకోకుండా ప్రభు త్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. సమ్మక్క వంశంలో పుట్టిన మంత్రి సీతక్క కూడా తమ సంస్కృతిని గౌరవించకపోతే ఇక తామెవరికి చెప్పుకోవాలని తుడుందెబ్బ, ఆదివాసీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్, కొప్పుల రవి ఆవేదన వ్యక్తంచేశారు. మాస్టర్‌ప్లాన్ పేరుతో సర్కార్ చేస్తున్న హడావుడి బంగారు కత్తితో మెడ కోసిన ట్టు ఉన్నదని పేర్కొంటున్నారు. సమ్మక, సారల మ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు కేవలం పూజారుల దేవతలు కాదని, ఆదివాసీ దేవతల ప్రతిరూపాలన్నది గుర్తించుకోవాలని సూచించారు. చరిత్ర తెలియకుండా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము గద్దెల నిర్మాణానికి వ్యతిరేకం కాదని, అలాగని ఇష్టారీతిగా సంస్కృతి, ఆచారాలను మంటగలిపితే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. మేడారంలో సర్కార్ రూపొందించిన మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆదివాసీ తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెలను ఒకే వరుసలో రూపొందించడమే కాకుండా గద్దెల కైవారం సాంచీ స్థూపాన్ని పోలి ఉన్నదని ఆరోపించారు. సమ్మక దేవర కేవలం వడ్డెల (పూజారుల)తోపాటు అఖండ భారతదేశంలోని 101 కోయ రాజ్యాల్లోని 750 ఇంటి పేర్లకు దేవరగా నాటి కోయ రాజులు కొలిచారని పేర్కొన్నారు. అలాంటి ఇలవేల్పులకుసంబంధించిన అం శంపైకాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటుందని ప్రశ్నించారు. తల్లుల గద్దెల మార్పిడి నిర్ణయాన్ని మార్చుకోకపోతే సర్కారు తగిన మూల్యం సంప్రదాయం బయటి ఆరిటెక్చర్లకు ఏం తెలుసని ప్రశ్నించారు. బయట ఆరిటెక్చర్ల డిజైన్లు మేడారానికి అవసరంలేదని తెగేసి చెప్పారు. గద్దెల ఏర్పాటు దికులకు ప్రత్యేక వాస్తు పూర్వం నుంచి కొనసాగుతూ వస్తున్నదని అన్నారు.



**50 కోట్లు రాగానే ఏపకక్ష నిర్ణయాలా?**

రూపొందించిన డిజైన్ లో గద్దెల కైవారం నలుదిక్కులా ద్వారాలకు సాంచీస్తూపంఆనవాళ్లు, హిందూమత ఆనవాళ్లు ఉన్నాయని తుడుందెబ్బ, ఆదివాసీ స్టూడెంట్స్ యూనియన్ సహా ఆదివాసీ ప్రతినిధులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. అదే గను క జరిగితే మేడారం జాతర నిర్వహణ, పవిత్రత నుంచి తమను పూర్తిగా దూరంపెడుతున్నట్టు అనుమానించాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. సమ్మక, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల నూతన నిర్మాణానికి వ్యతిరేకం కాదని, వాటి నమూనా, అమరిక విధానానికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. ప్రభుత్వం అంత పెద్ద నిర్ణయం తీసుకునే ముందు ఆదివాసీ సంఘాలు, పెద్దలు, వేల్పు జాతరల తలపతుల సలహాలు, సూచనలు ఎందుకు తీసుకోలేదని మైపతి అరుణ్‌కుమార్ ప్రశ్నించారు. 1944లో మేడారం గద్దెల మార్పిడి చేయాల్సి వచ్చినపుడు 30 కోయగూడేల పెద్ద మనుషుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని, ఇప్పుడు మాత్రం ఆధునీకరణకు రూ.50 కోట్లు రాగానే ఏకపక్ష నిర్ణయాలా? అని ప్రశ్నించారు.

**మంత్రి సీతక్క కూడా..**

మేడారం సమ్మక వంశమైన రాయిబండాని వంశంలో పుట్టిన మంత్రి సీతక్క కూడా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు విఘాతం కలుగుతుంటే స్పందించకపోతే తమ బాధను ఎవరికి చెప్పుకోవాలని ఆదివాసీ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమ్మక దేవర మూలం తో ఆటలు వద్దని హితవు పలికారు. ఈ విషయం లో పునరాలోచన చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం కోసం సమ్మక దేవర కుడివైపు ఉన్న భర్త పగిడిద్దరాజు గద్దెను మార్చడం ప్రకృతి ధర్మాన్ని విస్మరించడమేనని, గద్దెను వెనక్కి ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. పూర్వకాలంలో కోయ పెద్దలు వాస్తు విధానం తెలియక గద్దెల నిర్మాణం చేశారా? అని నిలదీశారు. ప్రభుత్వాన్ని విమర్శించటం సరికాదుగద్దెల మార్పు విషయంలో ప్రభుత్వాన్ని, మంత్రులు సీతక్క, కొండ సురేఖను విమర్శించడం సరికాదని మేడారం పూజారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీ ఆచార వ్యవహారాల ప్రకారం జాతరను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు.

# రేవంత్.. లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమా?



తెలంగాణ ప్రతిష్ఠ పెంచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ-కార్ రేస్ నిర్వహించామని, ఈ వ్యవహారంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ ప్రతిష్ఠ పెంచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ-కార్ రేస్ నిర్వహించామని, ఈ వ్యవహారంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ఈ-కార్ రేస్‌ను తొలిసారి బ్రహ్మాండంగా నిర్వహించామని, మరుసటి ఏడాది కోసం రూ.46 కోట్లు ప్రభుత్వం నుంచి బ్యాంకు ద్వారా పంపించామని, ఆ మొత్తం సదరు సంస్థకు చేరిందని తెలిపారు. ప్రభుత్వం నుంచి పంపించిన మొత్తం అక్కడకు చేరిన తర్వాత.. ఇక అవినీతికి తావులేదని, అందుకే దీనిని లొట్టపీసు అంటున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం కావాలని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. నిజాయతీగా పనిచేయడం వల్లే దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగకున్నా తానే లైడిటెక్టర్ టెస్ట్ కోరుతున్నానని అన్నారు. 'నా మీద ఏసీబీ కేసు ఉన్నది. రేవంత్‌రెడ్డి మీద కూడా ఏసీబీ కేసు ఉన్నది. రేవంత్‌రెడ్డి వస్తరా? ఏసీబీ డీజీ వస్తరా.. లైవ్ కెమెరాలు పెట్టండి.. లైడిటెక్టర్ టెస్ట్ పెట్టండి. దూద్‌కా దూద్.. పానీకా పానీ తేల్తది. రాష్ట్ర ప్రజలు చూస్తరు. నువ్వు బ్యాగులు మోసినవా లేదా? పైసలు పంచినవా? లేదా? ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కేసులో దొరికినవా? లేదా? నువ్వు చెప్పు.. నేను చెప్త. ఎవరు నిజం చెప్తున్నరు? ఎవరు అబద్ధం చెప్తున్నరో లైడిటెక్టర్ రాష్ట్ర ప్రజలు చూస్తరు. అని కేటీఆర్ స్పష్టంచేశారు. హైదరాబాద్ నందినగర్‌లో మంగళవారం ఈ-కార్ రేస్ అంశంపై మీడియా అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చారు. 'తెలంగాణ, రెండేండ్లు జరుగాల్సి ఉండే. కానీ ఆపేశారు. హైదరాబాద్‌లో మొబిలిటీ వ్యాలీ, పరిశ్రమలు రావాలి. మన పిల్లలకు ఉద్యోగాలు రావాలనే ఉద్దేశంతో ఎదుగుతున్న ఈవీ రంగంలో ప్రోత్సాహకాలు రావడానికి ఈ-కార్ రేస్‌తో ఒక ముందడుగు వేసినం. రేస్‌ను ఆకర్షణగా పెట్టాం. ప్రభుత్వం నుంచి రూ.46 కోట్ల కట్టాలని ఆదేశాలు ఇచ్చింది నేనే అని స్పష్టంగా చెప్పిన. ప్రభుత్వం నుంచి రూ.46 కోట్లు బ్యాంకు ద్వారా పోయినయి. అవతలివారి దగ్గర ఎక్కడిది? అవినీతిని నిరోధించడానికి శాఖ ఎక్కడిది? ఏ చార్జిషీట్లు, ప్రాసిక్యూషన్లు, జైళ్లు వేసుకుంటరో వేసుకోండి' అని కేటీఆర్ సవాల్ విసిరారు. వదిలిపెట్టే ప్రసక్తే లేదుతాను ఏ తప్పు చేయలేదని, రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చే ప్రయత్నం మాత్రమే చేశానని కేటీఆర్ స్పష్టంచేశారు. 'ఇలాంటి ఎన్ని కేసులు పెట్టినా, రైతుల తరపున కొట్లాడుతం, మహిళల తరపున కొట్లాడుతం, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం గాక వదిలిపెట్టం. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలయ్యే వరకు నిలదీస్తూనే ఉంటం' అని కేటీఆర్ స్పష్టంచేశారు. ఏసీబీ కేసు పెట్టి, లీకులు ఇచ్చి ఏం చేద్దామనుకుంటున్నరని ప్రశ్నించారు.

## కేటీఆర్‌ను కలిస్తే తప్పేంటి.. దానికి రేవంత్‌రెడ్డి పర్మిషన్ తీసుకోవాలా.. నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఇటీవల భేటీ కావడంపై కూడా ఏపీ మంత్రి, టీడీపీ నేత నారా లోకేశ్ స్పందించారు. కేటీఆర్‌ను కలుస్తానని.. ఆయన్ను ఎందుకు కలవకూడదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఇటీవల భేటీ కావడంపై కూడా ఏపీ మంత్రి, టీడీపీ నేత నారా లోకేశ్ స్పందించారు. కేటీఆర్‌ను కలుస్తానని.. ఆయన్ను ఎందుకు కలవకూడదని ఆయన ప్రశ్నించారు. గతంలోనూ వివిధ సందర్భాల్లో కేటీఆర్‌ను కలిశానని గుర్తుచేశారు. కేటీఆర్‌ను కలవాలంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అడగాలా అని ప్రశ్నించారు. తెలంగాణపై టీడీపీ ఫోకస్ చేస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో టీడీపీ పోటీపై పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుదే తుది నిర్ణయమని పేర్కొన్నారు. కవితను టీడీపీలోకి తీసుకోవడమంటే జగన్‌ను చేర్చుకున్నట్లేనని వ్యాఖ్యానించారు. ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఎందుకు ఓటు వేశారో జగన్‌ను వైసీపీ ఎంపీలు అడగాలని నారా లోకేశ్ సూచించారు. ఇప్పుడే కాదు.. 2029 ఎన్నికల్లోనూ మోదీకి మద్దతిస్తామని స్పష్టం చేశారు. రెడ్‌బుక్‌లో చాలా స్కామ్‌లు ఉన్నాయని నారా లోకేశ్ అన్నారు. అవన్నీ బయటకు వస్తాయని తెలిపారు. ఆ భయంతోనే జగన్ బెంగళూరులో ఉంటున్నారని విమర్శించారు. ఏపీ లిక్కర్ కేసులో ప్రభుత్వ జోక్యం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు విచారణ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. ఫైబర్ నెట్‌ను టాటా సంస్థకు ఇచ్చే చర్చ జరగలేదని స్పష్టం చేశారు

## ఒకప్పుడు ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారు.. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.. మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు



గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు మొత్తం రివర్స్ అవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఒకప్పుడు ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారు.. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.. మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలుగతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు మొత్తం రివర్స్ అవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం మల్లారెడ్డి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం చామకూర మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని తెలిపారు. హైదరాబాద్‌కు కేటీఆర్ మల్టీ నేషనల్ కంపెనీలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగోలేదని తెలిపారు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవారని.. కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోందని ఆవేదన చెందారు. తెలంగాణ వాళ్లు కూడా ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే పాత రోజులు వస్తాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆ దేవుడిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని తెలిపారు

## ఏపీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్.. రాగల 24 గంటల్లో ఈ జిల్లాలో భారీ వర్షాలు!



ఏపీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడింది తెలిపింది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని సూచించింది. %ఎముఖజఎ ఝఉఅం% ఎ ఏపీకి వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడింది తెలిపింది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని సూచించింది. రానున్న ఐదు రోజుల పాటు కోస్తాంధ్రలోఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎల్లుండి నుంచి 40-60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్‌ల వద్ద ఉండరాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది

## జేపీ నడ్డాకు చంద్రబాబు ఫోన్.. ఏపీకి భారీగా యూరియా కేటాయింపు



ఏపీకి కేంద్ర ప్రభుత్వం భారీగా యూరియాను కేటాయించింది. ఇప్పటికే రాష్ట్రంలో 80 వేల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉండగా.. మరో 50వేల టన్నుల యూరియాను కేటాయించింది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం భారీగా యూరియాను కేటాయించింది. ఇప్పటికే రాష్ట్రంలో 80 వేల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉండగా.. మరో 50వేల టన్నుల యూరియాను కేటాయించింది. వివిధ సంస్థల ద్వారా రెండు రోజుల్లోనే ఈ యూరియా రాష్ట్రానికి రానుందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ 82,151 టన్నులకు అదనంగా 50 వేల టన్నులు కేటాయించారని వెల్లడించారు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాలకు 41,183 టన్నులు సరఫరా చేశామని, మరో 40,968 టన్నులు రవాణాలో ఉందని చెప్పారు. తక్షణ అవసరాలకు అనుగుణంగానే యూరియాను వాడాలని విజ్ఞప్తి చేశారు

## కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %దీ1, దీ2, దీ3, దీ6, దీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..

**అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.

**సూర్య కిరణాల నుంచి రక్షణ**

అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# గ్రీన్ టీతో మెదడు చురుకుదనం

గ్రీన్ టీ ఆరోగ్యకరం అనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే గ్రీన్ టీలోని సహజసిద్ధ మూలకాలు అల్జీమర్స్ నుంచి మెదడుకు రక్షణ కల్పిస్తాయనే ఒక అధ్యయనం తాజాగా వెలుగులోకొచ్చింది.గ్రీన్ టీలోని నికోటినమైడ్, ఎపిగాలోక్టేకిన్ గాలేట్ అనే రెండు సహజసిద్ధ మూలకాలు మెదడులోని పాత కణాలు కొత్త వాటిలా చురుగ్గా పని చేసేందుకు దోహదపడతాయని క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయ పరిశోధకులు కనిపెట్టారు. ఈ రెండు మూలకాలు, నష్ట నివారణలో తోడ్పడే జిటిపి అనే కీలక శక్తి అణువులను పునరుద్ధరిస్తాయని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రయోగాన్ని వయసు పైబడిన ఎలుకల మీద చేపట్టినప్పుడు, అల్జీమర్స్ వ్యాధితో ముడిపడి ఉన్న అమైలాయిడ్ బీటా అనే ప్రొటీన్ మోతాదు తగ్గడాన్ని పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా మనుషులకు వయసు పైబడినప్పుడు, మెదడు కణాలు శక్తిని కోల్పోతూ ఉంటాయి. ఆ కణాలను గ్రీన్ టీలోని రెండు సహజసిద్ధ మూలకాలతో చికిత్స చేసినప్పుడు, కేవలం 24 గంటల్లోనే, శక్తిమోతాదులు పెరిగి, మెదడులో 'ఆటొఫజీ' ఊపందుకుంటోంది. ఈ చికిత్స ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుంది. గతంలో అల్జీమర్స్ పరిశోధనల్లో, మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో జిటిపి పాత్రకున్న ప్రాధాన్యాన్ని పరిశోధకులు పెద్దగా పట్టించుకోలేదు. తాజా అధ్యయనంలో వాటిని బలపరుచుకునే మార్గం తెలిసింది కాబట్టి గ్రీన్ టీతో మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా అల్జీమర్స్‌కు అడ్డుకట్ట వేయగలిగే మార్గం సుగమం అయింది.



## డ్రాగన్ ఫ్రూట్ ఉపయోగాలెన్నో

గులాబీ రంగులో ఆకర్షణీయంగా, చూడగానే తినేయాలనిపించేలా ఉంటుంది డ్రాగన్ ఫ్రూట్. ఈ పండులో అనేక పోషకాల ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఆ వివరాల గురించి తెలుసుకుందాం.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వలన జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటివి తగ్గుతాయి.ఈ పండులో ఐరన్ కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. అది ఎర్రరక్తణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను దూరం చేస్తుంది.ఇందులోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అలాగే కొల్లాజన్ ఉత్పత్తిని పెంచి అందాన్ని కాపాడుతుంది.దీనిలోని మెగ్నీషియం, క్యాల్షియంలు ఎముకల దృఢత్వానికి దోహదం చేస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిస్ యాసిడ్‌లు రక్తంలో చక్కెరస్థాయులను నియంత్రించడంలో సహాయపడతాయి.



### గుండె జబ్బుల బారిన పడొద్దంటే

## మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

# ఫ్యాటీ లివర్ సమస్యకు అద్భుతమైన ఛూమంత్రం ఈ మూలికలు తీసుకుంటే ప్రమాదకర వ్యాధి సైతం పరార్



శరీరంలో అదనపు కేలరీలు చేరడం వల్ల, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. వైద్య భాషలో దీనిని హెపాటిక్ స్టీటోసిస్ అంటే ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. నేటి కాలంలో చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా సాధారణమైనదిగా మారుతోంది. మధుమేహం, స్థూలకాయంతో బాధపడేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ చికిత్స వ్యాధి దశపై ఆధారపడి ఉంటుంది.ఫ్యాటీ లివర్.. మూడు దశలను కలిగి ఉంటుంది %-% గ్రేడ్ 1- హెపాటిక్ స్టీటోసిస్, గ్రేడ్ 2- నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, గ్రేడ్ 3- సిర్రోసిస్%ా% గ్రేడ్ 1 అనేది కాలేయంలో కొవ్వు చేరడం ప్రారంభ దశ. ఇందులో 5-33 శాతం కొవ్వు కాలేయంలో పేరుకుపోతుంది. ఇందులో ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనిపించవు. ఈ దశ చాలా తీవ్రమైనది కానప్పటికీ, మీరు కాలేయంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్న సంకేతం. ఇంటి నివారణల ద్వారా కూడా దీనిని పూర్తిగా తిప్పికొట్టవచ్చు.అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యకు కొన్ని ఆయుర్వేద చిట్కాలతో చెక్ పెట్టవచ్చు.. ముఖ్యంగా జీవనశైలిలో మార్పులతోపాటు.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలను పాటిస్తే.. కొవ్వు కాలేయ వ్యాధిని నివారించవచ్చు.. ఆయుర్వేదం ప్రకారం.. మీకు గ్రేడ్ 1 ఫ్యాటీ లివర్ ఉంటే, ఈ మూలికలు దాని పెరుగుదలను ఆపడంలో, పూర్తిగా నయం చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటితో ఫ్యాటిలివర్ కు చెక్ పెట్టండి..**

**తిప్పతీగ:** తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. వీటి కారణంగా, ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాలేయ పనితీరును ప్రభావితం చేసే వ్యాధులకు తిప్పతీగ ఆకులు ఇమ్యునోమోడ్యులేటర్‌గా పనిచేస్తాయి.. రోజూ అర టీస్పూన్ తిప్పతీగ పౌడర్‌ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.

**వెల్లుల్లి:** భారతీయ వంటగదిలో ఉపయోగించే ఈ మసాలా నిజానికి ఆయుర్వేదంలో ఉపయోగించే మూలిక. ఇందులో అల్లిసిన్, సెలీనియం ఉన్నాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడానికి ఎంజైమ్‌లను సక్రియం చేయడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కొవ్వు కాలేయంలో సహాయకరంగా ఉంటుంది.

**త్రిఫల:** కొవ్వు కాలేయ వ్యాధిలో త్రిఫల వినియోగం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.. కాలేయాన్ని శుభ్రపరిచే.. నిర్విషీకరణ చేసే సామర్థ్యం ఉసిరి, కరక్కాయ, తానికాయల మిశ్రమానికి ఉంది.. అటువంటి పరిస్థితిలో కొవ్వు కాలేయాన్ని నివారించేందుకు మీరు రోజూ అర టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు..

**పసుపు:** పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం నుండి కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది వ్యాధుల నుంచి కాలేయాన్ని రక్షిస్తుంది. మీరు గోరువెచ్చని నీటితో ఖాళీ కడుపుతో త్రాగవచ్చు.

(**నోట్:** ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# గాంధీజీ ఆరోగ్యం వెనుక సీక్రెట్ ఇదే ఈ డైట్ ప్లాన్ మీరు ట్రై చేస్తారా


మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకునేవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచేవారు మనదేశంలో అడుగడుగునా కనిపిస్తారు. అయితే, గాంధీజీ పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అనుసరించిన జీవనశైలిని అతి తక్కువమంది మాత్రమే ఫాలో అవుతుంటారు. అనారోగ్యకరమైన ఆహారం, అపసవ్య జీవనశైలితో.. నేటితరం నడి వయసులోనే వార్థక్యాన్ని సమీపిస్తున్నది. అలాంటివాళ్లంతా.. ఏడుపదుల వయసులోనూ చలాకీగా కనిపించిన గాంధీజీ నుంచి ఎంతో నేర్చుకోవాలి. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని నమ్మే మహాత్ముడి సిద్ధాంతాలను ఒంట బట్టించుకోవాలి.మహాత్మాగాంధీ పూర్తి శాకాహారి. మితాహారి కూడా! ఆహారం విషయంలో ఆయన కచ్చితంగా ఉండేవారు. తన రోజూవారీ ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం మాత్రమే తీసుకొనేవారు. వీటిలో అధికంగా ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయి. శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. పచ్చి కూరగాయలను తినడానికి ఇష్టపడే వారు. అవికూడా సేంద్రియ పద్ధతుల్లో పండించినవే! వండటం వల్ల కూరగాయల్లోని పోషకాలు పోతాయనీ, పచ్చిగా తింటేనే వాటిలోని ప్రొటీన్లు, విటమిన్లు పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయని చెప్పేవారాయన. తృణధాన్యాలతో చేసిన రొట్టెలను రోజూ తప్పకుండా తినేవారు. ముఖ్యంగా సాయంత్రాల్లో కూరగాయల సలాడ్ తీసుకొనేవారు. హెర్బల్ టీ తయారీలో బెల్లం మాత్రమే వాడేవారు. చక్కెరను పక్కన పెట్టేవారు. ఆయన శాకాహారి కాబట్టి, శరీరానికి కావాల్సిన మాంసకృత్తులను పొందడానికి డ్రైఫ్రూట్స్‌ను ఆశ్రయించేవారు.

**సవ్యమైన జీవనశైలితోనే..**

గాంధీజీ ప్రతిరోజు సుమారుగా 15 కిలోమీటర్లకు పైగా నడిచేవారు. నడకను మించిన వ్యాయామం లేదనేవారు. ఇక ప్రాణాయామం.. ఆయన దినచర్యలో భాగం. సాయంత్రం వేళల్లోనూ తక్కువస్థాయి వ్యాయామాలు చేసేవారు. ధూమపానం, మద్యపానంలాంటి అనారోగ్యకరమైన అలవాట్లకు ఆయన పూర్తి వ్యతిరేకం. ఈ రెండిటినీ నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై ఇవి అధిక చెడు ప్రభావాన్ని చూపుతాయని ఎప్పుడూ చెబుతుండేవారు. పర్యావరణ పరిశుభ్రతకూ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు గాంధీజీ. పర్యావరణం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని నమ్మేవారు. వ్యక్తిగత శుభ్రతనూ కచ్చితంగా పాటించేవారు.

**రోజువారీ జీవితం..**

గాంధీజీ తన దినచర్యను గోరువెచ్చని నీటితోనే ప్రారంభించేవారు. ఇలా చేయడం వల్ల రక్త నాళాలు ఉత్తేజితం అవుతాయి. కండరాలు, అవయవాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి.అల్లం టీ లేదా హెర్బల్ టీ తాగేవారు.సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకునేవారు.భోజనానికి 20 నిమిషాల ముందు



కూరగాయలు,పండ్లతో చేసిన సలాడ్ తీసుకొనేవారు.మధ్యాహ్న భోజనంలో పప్పుతోపాటు తృణధాన్యాలతో చేసిన రొట్టెలను తీసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం తినేవారు. అలాగే ఆయన భోజనంలో పెరుగు ఉండేలా చూసుకొనేవారు.సాయంత్రం పూట గ్రీన్ టీ లేదా అల్లం టీని తాగేవారు. డ్రై ఫ్రూట్స్‌ను స్నాక్స్‌గా తీసుకొనేవారు.గాంధీజీ రాత్రి భోజనం చాలా తక్కువగా ఉండేది. రాగి జావ, జొన్న అంబలి లాంటివి తాగేవారు.ఇక పడుకోడానికి 30 నిమిషాల ముందు ఆయుర్వేద మూలికలు కలిపిన కప్పు గోరువెచ్చని పాలను తీసుకునేవారు

# మళ్లీ మళ్లీ పెరిగే దంతాలు



పాల దంతాలు ఊడిపోయి, వాటి స్థానంలో శాశ్వత దంతాలొస్తాయి. ఈ రెండో దంతాలు ఊడిపోతే కట్టుడు దంతాలు మినహా మరే మార్గమూ ఉండదు. కానీ తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు మూడోసారి దంతాలు పెరిగే ఒక ఔషధాన్ని సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు. ఆసక్తికరమైన ఈ అంశం గురించి తెలుసుకుందాం!రెండోసారి ఊడిపోయిన శాశ్వత దంతాల స్థానంలో, చిగుళ్ల నుంచి మూడో దంతాల సెట్ పెరగడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. కిటానో ఆస్పత్రి మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ కట్సు టకహాషి నాయకత్వంలోని పరిశోధకుల బృందం, దంతాల పెరుగుదలకు అవరోధంగా మారుతున్న యుఎసఎజి-1 అనే జన్యు ప్రొటీన్‌ను అడ్డుకునే ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో, ఈ ప్రొటీన్‌ను అణచివేయడం ద్వారా, కొత్త దంతాల పెరుగుదల విజయవంతంగా ఊపందుకోవడాన్ని పరిశోధకులు కనిపెట్టారు. 2013 నాటికి ఈ చికిత్సను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, మనుషుల మీద కూడా ఈ ప్రయోగాలను చేపట్టడానికి పరిశోధకులు సిద్ధపడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఎన్నో కోట్ల మందికి మూడవ దంతాల సెట్ ప్రయోజనం దక్కుతుంది. దశాబ్దాల పునరుత్పాదక పరిశోధన ఆధారంగా నిర్మితమైన సైన్స్... షార్కులు, ఏనుగుల మాదిరిగానే మనుషులు కూడా సహజసిద్ధంగా పెరిగే బహుళ దంతాల సెట్‌ను కలిగి ఉంటారని పరిశోధకులు నమ్ముతున్నారు. డెంటల్ పల్ప్, ఎముకల పునరుత్పాదకతలో కొనసాగుతున్న అభివృద్ధి ఆధారంగా... జన్యుపరమైన కారణాల రీత్యా, ప్రమాదాల్లో, లేదా వార్థక్యంతో కోల్పోయిన దంతాలను తిరిగి మొలిపించుకునే వీలు కలుగుతుందని పరిశోధకులు అంటున్నారు.

# అమ్మల కోసమూ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందంటే



అన్నిటా మిన్నగా వినిపిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు.. కాబోయే అమ్మలు, పుట్టబోయే బిడ్డల కోసం పనిచేయనున్నది. ఐటీలో అగ్రగామి, సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగళూరు నగరం ఇందుకు వేదిక అవుతున్నది. మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా బెంగళూరు మహా నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం 'ఏఐ' సాయం తీసుకుంటున్నది.'సేవ్‌మామ్' పేరుతో ఏఐ ఆధారిత పైలట్ ప్రాజెక్టు ఇటీవలే ప్రారంభమైంది. దీని ద్వారా నగరంలోని గర్భిణులు, నవజాత శిశువులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నది. సురక్షితమైన ప్రసవాలు జరిగేలా చూసుకోవడానికి ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 300 మంది గర్భిణులు పేర్లను నమోదు చేసుకోగా.. వీరిలో 15 మంది హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్నవారిని గుర్తించారు.వీరికి పూసల దండలను పోలిన ఏఐ ఆధారిత స్మార్ట్ గ్యాడ్జెట్లను అందించనున్నారు. ఈ స్మార్ట్ గ్యాడ్జెట్లు స్థానిక ఆశా కార్యకర్తలు మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్‌లతో అనుసంధానమై ఉంటాయి. ఇవి ప్రసవం అయ్యేవరకూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తాయి. వారు ఎప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లాలో, ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో చెబుతాయి.పరీక్షల ఫలితాలను కూడా ట్రాక్ చేస్తాయి. ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు స్థానిక ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులకు సందేశాలు పంపుతాయి. ఇలా.. గర్భిణులతోపాటు వారికి పుట్టిన శిశువుల సంరక్షణ కోసం వెయ్యి రోజులపాటు ఫాలోఅప్ సేవలు అందిస్తాయి. డెలివరీ తర్వాత కూడా.. శిశువులను మానిటర్ చేస్తూ, ఎప్పుడెప్పుడు టీకాలు వేయించాలో కూడా చెబుతాయి. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తే.. మరింత విస్తృతంగా ఉపయోగించే యోచనలో ఉన్నారు అధికారులు.

## నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్




హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలి%నిధుల వేటలో హైదరాబాదీ స్టార్టప్11 మిలియన్ డాలర్లను సమీకరించిన జెహ్ ఏరోస్పేస్ముంబై, ఆగస్టు 5 : హైదారాబాద్‌కు చెందిన ఏరోస్పేస్ స్టార్టప్ జెహ్ ఏరోస్పేస్.. సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్‌లో 11 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించినట్టు మంగళవారం తెలియజేసింది. ఎలివేషన్ క్యాపిటల్, జనరల్ క్యాటలిస్ట్‌ల నుంచి సేకరించిన ఈ నిధులతో తయారీ సామర్థ్యం, కార్యకలాపాల విస్తరణ చేపట్టనున్నట్టు స్పష్టం చేసింది.గత నెల్లోనే ఇందులో ఇండిగో పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. కాగా, విశాల్ సంఘ్వీ, వెంకటేశ్ ముద్రగళ్ల ఈ సంస్థను స్థాపించారు

## టాటా క్యాపిటల్ మెగా ఐపీవో





బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారు. డ్రాఫ్ట్ పేపర్స్ దాఖలురూ.17,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంన్యూఢిల్లీ, ఆగస్టు 5 : బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ టాటా క్యాపిటల్.. దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించేందుకు రంగం సిద్ధమవుతున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ వద్ద రూ.17,200 కోట్ల మెగా ఐపీవో కోసం అప్‌డేట్ చేసిన డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసింది. వీటి ప్రకారం మొత్తం 47.58 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టనున్నారుఇందులో 21 కోట్ల ఈక్విటీ షేర్లు ఫ్రెష్ ఇష్యూగా, 26.58 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)గా రానున్నాయి. కాగా, ఓఎఫ్ఎస్‌లో టాటా సన్స్ ద్వారానే 23 కోట్ల షేర్లు సేల్‌కు వస్తున్నాయి. అలాగే ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) 3.58 కోట్ల షేర్లను అమ్మేయనున్నది.

## విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ గుడ్‌న్యూస్.. ఇలా చేస్తే మరో ఏడాది అప్‌డేట్స్..!




10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. విండోస్ 10ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇకపై ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. అయితే, ఇప్పటికిప్పుడు యూజర్లు అందరూ భయపడాల్సిన అవసరమేమీ లేదు. సాధారణ ట్రిక్‌తో సంవత్సరం పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందే అవకాశం ఉన్నది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10 యూజర్ల కోసం ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ాాఎఙబతీఱఎ పేరుతో ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.ఇప్పటికిప్పుడు విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారకుండా, హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని యూజర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోగ్రామ్‌ను తీసుకు వచ్చింది. వినియోగదారులు ఇందులో వినియోగదారులు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందుతారు. అయితే, కొత్త ఫీచర్లు, టెక్ సపోర్ట్ మాత్రం ఉండదు. అయితే, ఈ సేవలను పొందేందుకు యూజర్లు 30 డాలర్లు (రూ.2500) ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. పీసీ బ్యాకప్ చేసి ఉంటే.. మైక్రోసాఫ్ట్ రివార్డ్ పాయింట్లు ఉంటే ఈ సేవలను మాత్రం ఉచితంగా పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మీరు వాడుతున్న విండోస్ 10 సిస్టమ్ వాడుతున్న అందరికీ మైక్రోసాఫ్ట్ ఉచితంగానే విండోస్ 11 ఉచితంగా ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నది. 10 ఓఎస్‌ను కొనసాగించాలనుకునే వారికి ఈఎస్‌యూ (%జుూఖ%) తీసుకోవచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు

## పాత స్టాక్‌కు కొత్త ఎమ్మార్పీ తయారీదారుల




వద్ద ఉన్న పాత స్టాక్‌కు గరిష్ఠ రిటైల్ ధరను సవరించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో కొనుగోలుదారులు కొత్త స్టాక్ వచ్చేంత వరకు వేచి చూడకుండా, పాత స్టాక్‌కు మారిన ధరతో కొనుగోలు చేయడానికి వీలుంటుంది. పాత స్టాక్‌కు కొత్త ఎమ్మార్పీ తయారీదారుల వద్ద ఉన్న పాత స్టాక్‌కు గరిష్ఠ రిటైల్ ధరను సవరించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దీంతో కొనుగోలుదారులు కొత్త స్టాక్ వచ్చేంత వరకు వేచి చూడకుండా, పాత స్టాక్‌కు మారిన ధరతో కొనుగోలు చేయడానికి వీలుంటుంది.ంతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనం కలుగనున్నది. జీఎస్టీ రేట్లను రెండింటికి కుదించిన నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న వస్తువులపై జీఎస్టీ తగ్గే అవకాశాలు ఉండటంతో వీటి వల్ల కలిగే ప్రయోజనాలను వినియోగదారులకు బదలాయించనున్నారు. ఈ నెల 22 నుంచి మారిన జీఎస్టీ స్లాబుల ప్రకారం కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి

# పిల్లల చదువులపై జీఎస్టీ వాత.. టెక్స్ బుక్స్‌తో పాటు స్కూల్ ఫీజులు కూడా పెరిగే ఛాన్స్!




జీఎస్టీలో (వస్తు, సేవల పన్ను) విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది జీఎస్టీలో విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.(స్పెషల్ టాస్క్ బ్యూరో, నమస్తే తెలంగాణ): జీఎస్టీలో (వస్తు, సేవల పన్ను) విప్లవాత్మకమైన సవరణలు తీసుకొచ్చి పేద, మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగించామని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు గొప్పలకు పోతున్నది. నిజానికి ప్రభుత్వ తాజా నిర్ణయాలతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పిల్లల స్కూల్ ఫీజుల విషయానికే వస్తే, జీఎస్టీ తాజా సవరణలతో స్కూల్ ఫీజుల భారం, టెక్స్ట్‌బుక్స్ రేట్లు అమాంతం పెరిగే ప్రమాదం ఉన్నదని ఆర్థిక విశ్లేషకులు చెప్తున్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం తీసుకొనే కోచింగ్, ఆన్‌లైన్ క్లాసులు, ట్యూషన్ ఫీజుల్లో కూడా ఏ మాత్రం ఊరట దక్కలేదని వివరిస్తున్నారు.వాత పెట్టారిలా..స్కూల్, కాలేజీల ఫీజులపై ఎలాంటి జీఎస్టీ భారం ఉండదని పైకి చెప్తున్న కేంద్రప్రభుత్వం.. పాఠశాల నిర్వహణ ఖర్చులపై మాత్రం ట్యాక్సుల మోత మోగించింది. సప్లిమెంటరీ ఎడ్యుకేషన్ కిందకు వచ్చే స్కూల్‌లో వినియోగించే ఐటీ సేవలు, క్లీనింగ్, సెక్యూరిటీ, మెయింటెనెన్స్, డెవలప్‌మెంట్ తదితరాలపై గతంలో 12 శాతంగా ఉన్న జీఎస్టీని ఇప్పుడు 18 శాతానికి పెంచింది. ప్రస్తుతం ట్యూషన్ ఫీజుతో పాటు సెక్యూరిటీ, స్కూల్ డెవలప్‌మెంట్, టెక్, ల్యాబ్ సర్వీసులు ఇలా అన్నింటినీ కలిపి స్కూల్ ఫీజుగా యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. తాజాగా సప్లిమెంటరీ ఎడ్యుకేషన్‌పై కేంద్రం జీఎస్టీని పెంచడంతో పిల్లల స్కూల్ ఫీజులు మరింతగా పెరిగే ప్రమాదం ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యాలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని క్రెడిట్ చేసుకోలేవు కాబట్టి, ఈ పెరిగిన ఖర్చులు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారాన్ని మిగల్చడం ఖాయమని విద్యావేత్తలు చెప్తున్నారు.టెక్స్ట్‌బుక్స్‌పై భారమిలా..నోట్‌బుక్స్‌పై జీఎస్టీని ఎత్తేసిన కేంద్రం.. టెక్స్ట్‌బుక్స్, ప్రింటెడ్ స్టడీ మెటీరియల్‌పై మాత్రం 12 శాతంగా ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచింది. దీంతో స్కూల్ పిల్లల టెక్స్ట్‌బుక్స్, కోచింగ్‌కు ప్రిపేరయ్యే విద్యార్థుల స్టడీ మెటీరియల్ ధరలకు రెక్కలు రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో టెక్స్ట్‌బుక్స్, మెటీరియల్ ధరలు 10 శాతం నుంచి 15 శాతం మేర పెరిగే ప్రమాదం ఉన్నదని ది ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ (ఓపీఏ) జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ కమల్ మోహన్ చోప్రా అభిప్రాయపడ్డారు. ఇది దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది విద్యార్థులపై, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారాన్ని మోపుతుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై కేంద్రం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.కోచింగ్‌లు ప్రియమే!ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, ట్యూషన్లు, ఆన్‌లైన్ కోర్సులు-లెర్నింగ్ ప్లాట్‌ఫాంలపై జీఎస్టీని కేంద్రం 18 శాతంగానే కొనసాగించింది. దీంతో జేఈఈ, నీట్, సివిల్స్, సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో చేరాలనుకొనే వారికి, ఆన్‌లైన్ లెర్నింగ్, క్లాసులు వినే విద్యార్థులకు ఫీజుల విషయంలో ఊరట దక్కలేదనే చెప్పాలి. ఉదాహరణకు.. జేఈఈ లేదా నీట్ కోచింగ్ కోసం ఒక విద్యార్థి రూ. 50 వేలు ఫీజు కడితే, దానికి జీఎస్టీ రూపంలో రూ. 9 వేల వరకూ అదనంగా చెల్లించాల్సిందే. ఇది మధ్యతరగతి కుటుంబాలకు పెను భారమేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం తీసుకొన్న నిర్ణయాలపై పునరాలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తులం రూ. 1,12,750.. ఆల్‌టైమ్ హైకి బంగారం ధర..



ఒక్కరోజే రూ.5,080 పెరుగుదల దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా విజృంభించాయి. మునుపెన్నడూ లేనివిధంగా పరుగులు పెడుతూ సరికొత్త స్థాయిలను అధిరోహించాయి. మంగళవారం గోల్డ్ రేటు తులం రూ.1,12,750 తాకితే.. సిల్వర్ కిలో రూ.1,28,800 పలికింది. ఒక్కరోజే అటు పుత్తడి రూ.5,080, ఇటు వెండి రూ.2,800 పుంజుకున్నాయి. కిలో వెండిరేటూరికార్డుస్థాయికి..రూ.2,800ఎగిసి రూ.1,28,800దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా విజృంభించాయి. మునుపెన్నడూ లేనివిధంగా పరుగులు పెడుతూ సరికొత్త స్థాయిలను అధిరోహించాయి. మంగళవారం గోల్డ్ రేటు తులం రూ.1,12,750 తాకితే.. సిల్వర్ కిలో రూ.1,28,800 పలికింది. ఒక్కరోజే అటు పుత్తడి రూ.5,080, ఇటు వెండి రూ.2,800 పుంజుకున్నాయి. ఫ్యూచర్ మార్కెట్‌లోనూ పసిడి విలువ నయా రికార్డుల్ని సృష్టించింది. మరోవైపు ధరలు ఇలాగే దౌడుతీస్తే త్వరలోనే కిలో వెండి ధర రూ.1.50,000 చేరడం ఖాయమన్న అంచనాలు వినిపిస్తున్నాయి.బంగారం, వెండి ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం దేశీయంగా ఆల్‌టైమ్ హై రికార్డుల్ని నెలకొల్పాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు 10 గ్రాములు ఈ ఒక్కరోజే ఏకంగా రూ.5,080 ఎగబాకి తొలిసారి రూ.1,12,750 వద్ద నిలిచింది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ ప్రకటించింది. అలాగే కిలో వెండి ధర రూ.2,800 ఎగిసి మొదటిసారి రూ.1,28,800 వద్ద స్థిరపడింది. దీంతో ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా గోల్డ్, సిల్వర్ రేట్లు భారతీయ మార్కెట్‌లో పుంజుకున్నట్టైంది.హైదరాబాద్‌లో..హైదరాబాద్‌లోనూ పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలోనే 24 క్యారెట్ తులం రూ.1,10,290గా నమోదైంది. సోమవారంతో పోల్చితే రూ.1,360 పెరిగింది. ఇక 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) బంగారం రేటు రూ.1,01,100 పలికింది. ఈ ఒక్కరోజే రూ.1,250 ఎగిసింది. కాగా, గత 5 రోజుల్లో 10 గ్రాముల 24 క్యారెట్ ధర రూ.3,430, 22 క్యారెట్ రేటు రూ.3,150 పెరిగినట్టు స్థానిక మార్కెట్ వర్గాలు తెలియజేశాయి.ఇదీసంగతి..దేశీయ మార్కెట్‌లోబంగారం, వెండి ధరలు ఇంతలా పరుగులుపెట్టడానికి.. ఇన్వెస్టర్ల నుంచి పెద్ద ఎత్తున వ్యక్తమైన డిమాండ్ కూడా కారణమంటూ మార్కెట్‌లో తాజా ట్రేడింగ్ సరళిని నిపుణులు విశ్లేషిస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్ సైతం కలిసొచ్చిందని చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టించింది. ఒకానొక దశలో తొలిసారి 3,659.27 డాలర్లు పలికింది. చివరకు 3,652.72 డాలర్ల వద్ద నిలిచింది. ఈ ఒక్కరోజే 16.81 డాలర్లు పెరగడం విశేషం. గత వారం అమెరికాలో లేబర్ మార్కెట్ డాటా బలహీనంగా నమోదు కావడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షిత పెట్టుబడి సాధనమైన గోల్డ్ వైపునకు మళ్లించారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. అలాగే ఆయా దేశాల మధ్య ఉద్రిక్తతలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు సైతం ఇన్వెస్టర్లను పసిడి వైపు చూసేలా చేస్తున్నాయంటున్నారు.ఫ్యూచర్ మార్కెట్‌లో..స్పాట్ మార్కెట్‌తోపాటు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ బంగారం ధరలు కొత్త శిఖరాలను అధిరోహించాయి. దేశీయంగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)పై డిసెంబర్ నెల డెలివరీకిగాను తులం రూ.1,10,312 పలికింది. మునుపటితో చూస్తే రూ.723 ఎక్కువ. మరోవైపు అంతర్జాతీయంగా కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో డిసెంబర్ డెలివరీకి మునుపెన్నడూ లేనివిధంగా ఔన్స్ 3,698.02 డాలర్లుగా నమోదైంది. ఇదిలావుంటే రాబోయే రోజుల్లో వెండి ధరలు భారతీయ మార్కెట్‌లో మరింత పెరగవచ్చన్న అంచనాలున్నాయి. వచ్చే ఏడాది కాలంలో కిలో రేటు క్రమేణా పెరిగి రూ.1,50,000కు చేరవచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చెప్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్స్ 50 డాలర్లకు చేరవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు




స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసునూఖుంం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో %ఖీూూఖుస్త్ర% వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్‌ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది.ఎవరికి వర్తిస్తుంది?ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఎన్‌హెచ్‌ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది:ాసు ఎలా కొనాలి?వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన తర్వాత మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది

## ఫైలింగ్ తర్వాత 30 రోజుల్లో వెరిఫై చేయకపోతే మీ ఐటీ రిటర్న్ చెల్లదు..!




మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్ లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్‌హెచ్చరిస్తున్నారు. మీరు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేశారా..? అయితే అంతటితో మీ పని పూర్తి కాలేదు. ఆన్‌లైన్‌లో రిటర్న్‌లు అప్‌లోడ్ చేసిన తర్వాత 30 రోజుల్లోగా వాటిని తప్పనిసరిగా వెరిఫై చేయాల్సి ఉంటుందని, లేదంటే ఆదాయపు పన్ను శాఖ మీరు దాఖలు చేసిన ఆ రిటర్న్‌ను చెల్లనివిగా పరిగణిస్తుందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.కేవలం ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లో వివరాలు సమర్పించినంత మాత్రాన ప్రక్రియ ముగిసినట్లు కాదని నిపుణులు చెబుతున్నారు. 2025-26 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి ఐటీఆర్ ఫైల్ చేసేందుకు పొడిగించిన గడువు సెప్టెంబర్ 15 తో ముగియనుంది. ఇప్పటికే చాలామంది పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే ఫైలింగ్ తర్వాత అత్యంత కీలకమైన వెరిఫికేషన్ దశను నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.డువులోగా వెరిఫై చేయని రిటర్న్‌లను ఆదాయపన్ను శాఖ ప్రాసెస్ చేయదు. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లను రెండు పద్ధతుల్లో వెరిఫై చేయవచ్చు. అందులో మొదటిది సులభమైన ఈ-వెరిఫికేషన్ పద్ధతి. రెండోది ఆఫ్‌లైన్ పద్ధతి. ఆన్‌లైన్‌లో అయితే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా క్షణాల్లో వెరిఫికేషన్ పూర్తి చేయవచ్చు. ఇది చాలా సులభమైన, వేగవంతమైన పద్ధతి. ఇందుకు ఈ-ఫైలింగ్ పోర్టల్ లోకి లాగిన్ అయి, 'ఈ-వెరిఫై రిటర్న్' ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ 'ఆధార్ ఓటీపీ'ని సెలెక్ట్ చేసుకుని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే సరిపోతుంది.నెట్ బ్యాంకింగ్, డీమ్యాట్ ఖాతా, ఏటీఎంల ద్వారా ఎలక్ట్రానిక్ వెరిఫికేషన్ కోడ్ (%జుఎజ%) జనరేట్ చేసి కూడా ఈ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ ఉన్నవారు దాని ద్వారా కూడా వెరిఫై చేసుకోవచ్చు. ఒకవేళ ఆఫ్‌లైన్ పద్ధతిని ఎంచుకుంటే, ఐటీఆర్-వి అకనాలెడ్జ్‌మెంట్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, దానిపై సంతకం చేసి, ఫైల్ చేసిన 30 రోజుల్లోగా బెంగళూరులోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌కు పోస్టులో పంపాలి. అయితే ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది.ఏదైనా కారణంవల్ల 30 రోజుల గడువులోగా మీరు ఐటీఆర్ వెరిఫికేషన్ పూర్తి చేయలేకపోతే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ-ఫైలింగ్ పోర్టల్‌లోనే 'కండోనేషన్ ఆఫ్ డిలఅని అభ్యర్థన పెట్టుకోవచ్చు. ఆలస్యానికి గల కారణాలను వివరిస్తూ అభ్యర్థన సమర్పిస్తే ఆదాయపు పన్ను శాఖ దాన్ని ఆమోదించే అవకాశం ఉంటుంది. ఐటీ శాఖ ఆమోదం తెలిపితే మీ రిటర్న్ వెరిఫై అయినట్లుగా పరిగణిస్తారు

# తెరపైకి నితిన్ - శ్రీను వైట్ల కాంబినేషన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న టాలీవుడ్ స్టార్ హీరో నితిన్, దర్శకుడు శ్రీన్ వైట్ల కలిసి ఒక సినిమా చేయబోతున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొన్ని రోజులుగా వీరిద్దరికి సరైన హిట్లు పడలేదన్న విషయం తెలిసిందే. 2016 నుంచి 2025 మధ్య నితిన్ నటించిన సినిమాలలో భీష్మ మాత్రమే మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవల భారీ అంచనాలతో వచ్చిన తమ్ముడు చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో నితిన్ తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సమయంలోనే కెరీర్ పరంగా కీలక నిర్ణయం తీసుకోవాల్సిన టైంలో కొన్ని సంవత్సరాలుగా సరైన హిట్ లేని దర్శకుడు శ్రీను వైట్లతో జతకట్టబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కలయికలో రాబోతున్న సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని తెలుస్తోంది. శ్రీను వైట్ల విషయానికొస్తే బాద్‌షా తర్వాత ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా కూడా ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఇటీవల ఆయన రూపొందించిన విశ్వం చిత్రం కూడా పర్వాలేదనిపించినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కాంబినేషన్ నిజంగానే కార్యరూపం దాల్చుతుందా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు.



# పీటర్ హెయిన్ టీంతో యాక్షన్ షెడ్యూల్.. సాయి దుర్గ తేజ్ షెడ్యూల్ ఇదే

టాలీవుడ్‌లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు సాయి దుర్గ తేజ్. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం సంబరాల యేటి గట్టు రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. రూ.125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. ఇటీవలే కార్మికుల వేతన సమస్యపై ఇండస్ట్రీ బంద్ ప్రకటించిన నేపథ్యంలో షూటింగ్ నిలిచిపోయింది. అయితే తాజా కథనం ప్రకారం ఈ మూవీ చిత్రీకరణ మళ్లీ మిడ్ సెప్టెంబర్‌లో మొదలు కానుంది. పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ పీటర్ హెయిన్స్ పర్యవేక్షణలో యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ షెడ్యూల్ మొదలు కానుందన్న వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఖరీదైన సెట్స్‌లో విదేశీ ఫైటర్లతో సాయిధరమ్ తేజ్ యాక్షన్ పార్ట్‌ను షూట్ చేయనున్నారట. ఈ సీక్వెన్స్ తర్వాత విలన్‌గా నటిస్తున్న ఓ బాలీవుడ్ సూపర్ స్టార్ కాంబినేషన్, సాయి దుర్గతేజ్‌తో వచ్చే క్లైమాక్స్ షూట్ ఉండబోతున్నట్టు సమాచారం. ఈ రెండు యాక్షన్ ప్యాక్‌డ్ షెడ్యూల్స్‌తో షూటింగ్ మొత్తం పూర్తి కానుందట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీజీఐ, వీఎఫ్ఎక్స్ పనులు జెట్‌స్పీడ్‌లో సాగుతున్నాయి. ప్రేక్షకులకు అన్ని ఫార్మాట్లలో వినోదాన్ని అందించేలా సినిమాను రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సాయి దుర్గ తేజ్ ఇదివరకెన్నడూ కనిపించని అత్యంత పవర్ ఫుల్ రోల్‌లో కనిపించబోతుండగా.. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకున్నాడని టాక్. ఎస్‌వైజీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవి కృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది. రిలీజ్ డేట్‌పై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.




# తేజ సజ్జా మిరాయ్.. సెన్సార్ బోర్డ్ ఏ సర్టిఫికేట్ ఇచ్చిందంటే?

హనుమాన్ మూవీతో పాన్ ఇండియా క్రేజ్ దక్కించుకున్న హీరో తేజ సజ్జా. ప్రస్తుతం యాక్షన్-ఫాంటసీ చిత్రం 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ మూవీలో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ విలన్ రోల్‌లో కనిపించనున్నారు. తాజాగా మిరాయ్ సెన్సార్ బోర్డ్ సర్టిఫికేషన్ పూర్తి చేసుకుంది. ఈ ?సినిమాకు యూ/ఏ సర్టిఫికేషన్ వచ్చినట్లు హీరో తేజ సజ్జా ట్వీట్ చేశారు. పిల్లలతో కలిసి ఫ్యామిలీ ఈ మూవీని ఎంజాయ్ చేయండని పోస్ట్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా యాక్షన్, ఎమోషన్, భక్తి ఉండే చిత్రమని రాసుకొచ్చారు. కాగా.. ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా మెప్పించనుంది. అంతేకాకుండా శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో విడుదల చేయనున్నారు. 2డీతో పాటు 3డీ ఫార్మాట్‌లో రిలీజవుతోంది.



# రోషన్ 'ఛాంపియన్'లో మలయాళీ బ్యూటీ అనస్వర రాజన్

హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఛాంపియన్. ఈ సినిమాకు ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తుండగా.. స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అయితే ఈ చిత్రం నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. చంద్రలేఖ పాత్రలో అనస్వర నటించబోతుండగా.. కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఇందులో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332